## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:153 | శనివారం డిసెంబర్ 27 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## మా అయ్య మొగోడు.. తెలంగాణ తెచ్చిన మొనగాడు

- మా అయ్య పేరు బరాబర్ చెప్పకుంటా
- రేవంత్ రెడ్డి చిట్టినాయుడు కాదు.. భీమవరం బుల్లోడు
- దమ్ముంటే ఇంగ్లీష్, హిందీ, ఉర్దూ నేర్చుకో
- ఢిల్లీకి సంచులు మోసి పదవి కాపాడుకోవడం కాదు
- ఇచ్చిన హామీలను అమలు చేసి చూపాలి
- బిఆర్ఎస్‌లో ఉంటే ఆరికెపూడి ఎక్కడికి పోయినట్లు
- సిఎం రేవంత్‌కు కెటిఆర్ సవాల్



కేసీఆర్ ఒక్క ప్రెస్‌మీట్‌కు సీఎం రేవంత్ రెడ్డికి ముచ్చెమటలు పట్టాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇక కేసీఆర్ అసెంబ్లీకి వస్తే రేవంత్ రెడ్డి గుండె ఆగి చస్తాడని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లోని శేరిలింగంపల్లి నియోజకవర్గం అల్విన్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు దోసల అనిల్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కేటీఆర్ ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరస్వాగతం పలికారు. పేజి 2లో

# సాహస బాలలకు బాల పురస్కార్ అవార్డులు

## అవార్డులను అందచేసిన రాష్ట్రపతి ముర్ము



### భారత క్రికెట్ యువ సంచలనం
## వైభవ్ సూర్యవంశీ

**రాష్ట్రపతి చేతుల మీదుగా బాల పురస్కార్ స్వీకరణ**

భారత క్రికెట్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి ప్రతిష్టాత్మక అవార్డు లభించింది. 14 ఏళ్లకే వరల్డ్ రికార్డ్స్ క్రియేట్ చేస్తున్న ఈ చిచ్చరపిడుగును.. ప్రధాన్ మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్ వరించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అతడు శుక్రవారం పేజి 2లో




న్యూఢిల్లీ వేదికగా 'ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్' కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఢిల్లీలో నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చిన్నారులకు అవార్డులను ప్రదానం చేశారు. ఈ పురస్కారాలు ధైర్య సాహసాలు, కళలు, సంస్కృతి, పర్యావరణం, ఇన్నోవేషన్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ, క్రీడలు అనే ఆరు విభాగాల్లో సృజనాత్మకత చూపించిన వారికి అందించారు. అవార్డు గెలుచుకున్న పిల్లలు, వారి తల్లిదండ్రులకు రాష్ట్రపతి అభినందనలు తెలిపారు. వారి సాహసాలు, విజ్ఞానం దేశానికి గర్వకారణం ఆమె ప్రశంసించారు. వయసుకు మించి ధైర్యసాహసాలు, ప్రతిభను ప్రదర్శించే చిన్నారులకు 'వీర్ బాల్ దివస్' సందర్భంగా ఏటా పురస్కారాలు అందిస్తారు. పేజి 2లో

## వేములవాడ రాజన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు



వేములవాడ: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడలోని రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన భీమేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు ముందు భక్తులు వేములవాడ రాజన్నకు కోడె మొక్కులతో పాటు వివిధ ఆర్జిత సేవల మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. దీనికి తోడు వరుస సెలవులు రావడంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు స్వామివారి దర్శనానికి తరలివచ్చారు. స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడె మొక్కులు చెల్లించుకొని అభిషేకాలు నిర్వహించారు. అనంతరం బద్ది పోచమ్మ అమ్మవారిని దర్శించుకుని బోనాలు, పట్నం మొక్కులు చెల్లించారు. పేజి 2లో

# విద్యార్థులు సమాజాన్ని, దేశాన్ని లీడ్ చేయాలి




- బాలికలు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలి
- నిమ్మకూరు పర్యటనలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న భువనేశ్వరి

# మన పురాణాల గురించి పిల్లలకు చెప్పాలి:

**పురాణాలే మన సూపర్ హీరోలు:**

- పిల్లలకు స్పైడర్‌మ్యాన్, బ్యాట్‌మ్యాన్ వంటి పాశ్చాత్య సూపర్ హీరోల కంటే.. మన హనుమంతుడు, అర్జునుడు, రాముడి గురించి చెప్పాలని సీఎం సూచించారు.
- హనుమంతుడు సూపర్‌మ్యాన్ కంటే గొప్పవాడని, అర్జునుడు ఐరన్‌మ్యాన్ కంటే మించిన వీరుడని వివరించారు.
- ఎన్టీఆర్ కృషి: పురాణాలను ప్రజలకు చేరువ చేయడంలో ఎన్టీఆర్ చేసిన సినిమాల పాత్ర అపారమని కొనియాడారు.
- టెక్నాలజీ సిటీలు: రాష్ట్రంలో భవిష్యత్తు అభివృద్ధి కోసం నాలుగు కీలక నగరాలను ప్రకటించారు:



తిరుపతి: స్పైడర్‌మ్యాన్ వంటి సూపర్ హీరోల కంటే మన పురాణాల గురించి పిల్లలకు చెప్పాలని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. సూపర్‌మ్యాన్ కంటే మన హనుమంతుడు గొప్పవాడని.. బ్యాట్‌మాన్, ఐరన్‌మ్యాన్ కంటే అర్జునుడు గొప్పయోధుడనే విషయాలను వివరించాలని చెప్పారు. రాముడిని మించిన పురుషోత్తముడు ప్రపంచంలో ఎవరూ లేరని.. రామరాజ్యం గురించి తెలపాలన్నారు. తిరుపతిలో నిర్వహించిన భారతీయ విజ్ఞాన సమ్మేళనంలో సీఎం మాట్లాడారు.
అవతార్ సినిమా కంటే భారతం, రామాయణాలు గొప్పవని పిల్లలకు చెప్పాల్సిన బాధ్యత మనపై ఉందని చంద్రబాబు చెప్పారు. ఎవరు మంచివాళ్లో.. ఎవరు చెడ్డవాళ్లో వివరించాలని సూచించారు. దీనివల్ల పిల్లలకు మంచి, చెడుల మధ్య వ్యత్యాసాలు తెలుస్తాయన్నారు. ప్రజలు పురాణాల గురించి మరిచిపోయే సమయంలో ఎన్టీఆర్ ఎన్నో పురాణగాథలతో కూడిన సినిమాలు చేశారని గుర్తుచేశారు.
పేజి 2లో

## సాఫ్ట్‌వేర్ ఉద్యోగం మానేసి.. గంజాయి తరలిస్తూ పోలీసులకు చిక్కిన యువతి



నర్సీపట్నం అర్బన్: అనకాపల్లి జిల్లా నాతవరం పోలీసులు శుక్రవారం గంజాయి ముఠాని అరెస్టు చేశారు. కేసు వివరాలను నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసరావు మీడియాకు వివరించారు. నిందితుల నుంచి 74 కిలోలు గంజాయి, కారు, రెండు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ మొత్తం రూ.33 లక్షలు ఉంటుందని తెలిపారు. పేజి 2లో

## కారును ఢీకొట్టిన ప్రైవేటు ట్రావెల్స్ బస్సు.. ముగ్గురి మృతి




గుంటూరు రూరల్: ఆగి ఉన్న కారును ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీకొట్టిన ఘటనలో ముగ్గురు మృతి చెందారు. మరో ముగ్గురికి గాయాలయ్యాయి. గుంటూరు జిల్లా నల్లపాడు స్టేషన్ పరిధి అంకిరెడ్డిపాలెం సమీపంలోని జాతీయ రహదారిపై ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మృతులను తెలంగాణలోని సూర్యాపేటకు చెందిన సుశీల(64), వెంకయ్య(70), మహేశ్(28)గా గుర్తించారు. తిరుపతి నుంచి తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగింది. మృతదేహాలను నల్లపాడు పోలీసులు ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు..

### ఆరా మస్తాన్‌ను రెండోసారి విచారించిన సిట్



ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక సాక్షి ఆరా మస్తాన్ సిట్ విచారణ ముగిసింది. రెండున్నర గంటల పాటు మస్తాన్‌ను విచారించిన ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు రెండో సారి ఆయన స్టేట్‌మెంట్‌ను నమోదు చేశారు. పేజి 2లో



# ఇది సకాలపు సబబేనా

జిలుగువెలుగుల భారత్ గురించి మనం వినని రోజంటూ ఉండదు. ఉరుకులు పరుగులు తీస్తున్న మన ఆర్థిక వ్యవస్థ గురించీ, క్రమం తప్పకుండా ఐదేళ్లకొకసారి శాంతియుతంగా ప్రభుత్వాలను మార్చుకుంటున్న మన ప్రజాస్వామ్యం ఘనత గురించీ ఇంటా బయటా చాలా ప్రశంసలూ వినపడతాయి. ప్రశంసలన్నిటినీ వొట్టి ప్రచారాలుగా, అతిశయోక్తులుగా కొట్టేయటం తేలిక! విశ్లేషించటమే కష్టం! వాస్తవాలనూ ప్రశంసలనూ తక్కెడలో పెట్టి ఒకదానికొకటి సరిగ్గా తూగుతున్నాయా? లేదా? అని బేరీజు వేసుకుంటే దిద్దుబాట్ల అవసరాలు కనపడతాయి. వాటికి సంసిద్ధతను వ్యక్తంచేయటమే ఇప్పుడున్న పరిస్థితుల్లో చాలా సాహసంతో కూడిన పని! ఆరోగ్యకరమైన, నిర్మాణాత్మక విమర్శలు చేయటానికి ప్రజాస్వామ్యాల్లో కూడా ఏటికి ఎదురీదాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. భావప్రకటనా స్వేచ్ఛకు తిరుగులేదన్న దేశంగా పేరొందిన అమెరికాలో కూడా దానికి వ్యతిరేక వాతావరణం విజృంభిస్తోంది. వ్యక్తుల సామాజిక మాధ్యమాల ఖాతాలను జల్లెడపట్టి ప్రభుత్వ వ్యతిరేక, అనుకూల భావాల వారీగా చిట్టాలను రూపొందిస్తున్నారు. అమెరికా విధానాలను ఎప్పుడో ఒకప్పుడు విమర్శించినవారూ, ఇప్పటికీ వాటితో ఏకీభావం లేనివారూ సైతం తగిన జాగ్రత్తలు తీసుకోవటంలో తలకిందులై పోతున్నారు!

అక్కడ సంగతి సరే.. మరిక్కడ సంగతేంటని ప్రశ్నించుకుంటే సంతృప్తికరమైన జవాబు లభించదు. రాజకీయాలనూ, ఆర్థిక విషయాలనూ నిర్మొహమాటంగా చర్చించటం అరుదైపోతోంది. రాజకీయంగా మావైపో, ఆవలివైపో అన్న ధోరణే ప్రబలిపోతోంది. దీనికి భిన్నంగా సమస్యలను సామాజిక, ఆర్థిక, న్యాయ దృష్టితో అంచనా వేయటం, మెరుగైన ముందడుగులు సూచించటం ఎవరైనా చేస్తే సకాలపు సబబుగా భావించాల్సి వస్తోంది. రాజకీయ, ఆర్థిక విశ్లేషణలో ఇప్పటికే గణనీయంగా కృషిచేసిన ఇద్దరు అధ్యాపకులు అతుల్ కోహ్లీ, కాంతా మురళి 'డెమొక్రసీ అండ్ ఇనీక్వాలిటీ ఇన్ ఇండియా' అన్న తమ తాజా రచనతో ఆ పనిని సమర్థంగా చేశారు. స్వాతంత్ర్యం సాధించిన నాటి నుంచి ఇప్పటివరకూ భారత్ చాలా కష్టతరమైన ప్రయాణాన్నే చేసింది. సాధించిన గణనీయ విజయాలూ ఉన్నాయి. గట్టిగా ఆశించినా చేరుకోలేని గమ్యాలూ ఉన్నాయి. మతతత్వంతో మొదటికే మోసంవస్తోన్న ప్రమాదాలూ నెలకొంటున్నాయి. వీటి వెనకున్న రాజకీయాలనూ, వాటితో ప్రభావితమవుతోన్న ఆర్థికరంగాన్నీ మనం లోతుగా అర్థంచేసుకోవటమే అసలు సమస్య.

దేన్నైనా ఏ దృక్పథంతో అర్థంచేసుకోవాలన్నది ఎప్పుడూ చిక్కుసమస్యగానే ఉంటుంది. మతదృక్పథంతో ప్రపంచాన్ని చూడటం ఒకరకంగా తేలికైన పని! కష్టాలకూ, నష్టాలకూ, అర్థాలకూ, అనర్థాలకూ, అసమానతలకూ, అదృష్టాలకూ, దురదృష్టాలకూ, అధోగతులకూ, పురోగతులకూ.. ఒక సకలాతీతశక్తినే కారణంగా భావిస్తే, అన్నిటిలోనూ యథాతథస్థితిని ఆమోదిస్తూ కాలాన్ని వెళ్లదీయొచ్చు. కానీ కాలమే మనిషిని ఆ తరహా ఆలోచనల్లో నిలువనీయటం లేదు. పాలనలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించే ప్రజాస్వామ్య రాజకీయాలు, ఆర్థిక అసమానతలను ఒక పరిమితిలో ఉంచాలనే ఆధునిక దృక్పథాలు బలపడుతోన్న ప్రపంచంలో.. ఎక్కడి పరిస్థితులనైనా వాటికి అనుగుణంగానే విశ్లేషించాలన్న వివేచనే పదునుతేలుతోంది.ప్రజల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచటానికి తోడ్పడాల్సిన రాజకీయాల్లో కుల, మత అస్తిత్వాల ప్రాధాన్యం పెరగటం, ఆర్థిక అసమానతలు ఏ దేశంలో లేనంతగా పెట్రేగటం భారత్‌కు పెనుసవాళ్లుగా మారాయి. ఆర్థిక ప్రగతికి ప్రభుత్వ విధానాలు దోహదం చేసి.. పరిశ్రమలు, సంస్థల ఏర్పాటులో ప్రభుత్వం క్రియాశీలకపాత్ర పోషించి.. అవసరమైన చోట స్వయంగా స్థాపించి.. అభివృద్ధిఫలాలు అన్ని వర్గాలకూ హేతుబద్ధంగా అందేలా కృషిచేయాలన్న లక్ష్యం 1980ల వరకూ దేశంలో ఎంతోకొంత ఉండేది. ఆ తర్వాత నుంచీ ప్రభుత్వాలు క్రమేపీ ఆ పాత్ర నుంచి తప్పుకొని ఆర్థికాభివృద్ధిని సాధించే లక్ష్యం ప్రైవేటు పరిశ్రమాధిపతులదిగా, వ్యాపారవేత్తలదిగా మాత్రమే భావించటంతో కీలకమార్పులు రావటం మొదలయ్యాయి. పరిశ్రమలకు కావాల్సిన సౌకర్యాలను కల్పించటం, వాటికి వనరులను కేటాయించటం, పన్నురాయితీలు ఇవ్వటం, వాటిల్లో పెట్టుబడులకు

## మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు, భీమారం ఎస్సై కె. శ్వేత,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 26:** మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని భీమారం ఎస్సై కె. శ్వేత అన్నారు, శుక్రవారం రోజున భీమారం మండల కేంద్రంలో జాతీయ రహదారిపై డ్రంకన్ డ్రైవ్, వాహనాల తనిఖీ నిర్వహించారు, భీమారం ఎస్సై కె. శ్వేత మాట్లాడుతూ పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నూతన సంవత్సర వేడుకల దృష్ట్యా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు అన్నారు, ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ పి. మల్లయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు





# వేములవాడ రాజన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

మొదటి పేజీ తరువాయి

దీంతో క్యూలైన్లతో పాటు ఆలయ పరిసరాలు భక్తజనసంద్రంగా మారాయి. స్వామివారి దర్శనానికి 5గంటలకు పైగా సమయం పడుతోంది. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను ఈవో రమాదేవి పర్యవేక్షించారు. ఏఎస్పీ రిత్విక్ సాయి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు..

## ఆరా మస్తాన్‌ను రెండోసారి విచారించిన సిట్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: విచారణ అనంతరం ఆరా మస్తాన్ మాట్లాడుతూ.. గతంలో తాను చెప్పిన వివరాలనే సిట్ అధికారులు మళ్లీ అడిగారని, తనకు తెలిసిన అన్ని అంశాలను స్పష్టంగా చెప్పానన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు ప్రభాకర్‌రావు వెల్లడించిన అంశాలను క్రాస్ చెక్ చేసుకునేందుకే తనను మరోసారి విచారణకు పిలిచారని తెలిపారు. సిట్ అధికారులు తన ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన డేటాను తన ముందే ఉంచారని, ఆ డేటా ప్రకారం 2020 నుంచే తన రెండు ఫోన్లు ట్యాప్ అయినట్లు పేర్కొన్నారని ఆరా మస్తాన్ చెప్పారు. ముఖ్యమైన సాక్షులను సిట్ విచారిస్తోందని, ఉన్నత స్థాయి అధికారులతో సిట్ ఏర్పాటు చేయడంతో దర్యాప్తు తుది దశకు చేరుకుందని అభిప్రాయపడ్డారు. వారం రోజుల్లో మళ్లీ విచారణకు పిలిచే అవకాశముందని తెలిపారు. ఈ కేసు త్వరలోనే ముగింపు దశకు చేరుకుంటుందని మస్తాన్ అన్నారు.

# మన పురాణాల గురించి పిల్లలకు చెప్పాలి:



మొదటి పేజీ తరువాయి

వాటి ద్వారా చైతన్యం తెచ్చిన గొప్ప నాయకుడు ఆయన అని కొనియాడారు. రాజకీయాల్లోనూ అదే స్థాయిలో విలువలు పాటించారన్నారు. దేశాభివృద్ధికి మాజీ ప్రధాని వాజ్‌పేయి గతంలో పునాదులు వేశారని.. ఇప్పుడు ప్రధాని మోదీ అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. వినూత్న ఆలోచనలతో కొత్త ఆవిష్కరణలు చేపట్టాలన్నారు. భవిష్యత్తులో మనదేశం సూపర్ పవర్ కాబోతోందని చెప్పారు. మన దేశం, భారతీయత గురించి చర్చించేందుకు భారతీయ విజ్ఞాన సమ్మేళనం మంచి వేదికన్నారు. సంస్కృతి సంప్రదాయాలను నిలబెడుతూ.. దేశాభివృద్ధి కోసం ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ కృషి చేస్తున్నారని చంద్రబాబు కొనియాడారు.

**2047 నాటికి ప్రపంచశక్తిగా భారత్**

"మన దేశంలో నాలెడ్జ్‌కు కొదవలేదు. దేశాభివృద్ధిలో అనేక రంగాలు మిళితమై ఉన్నాయి. 1991లో ఆర్థిక సంస్కరణల తర్వాత అత్యంత కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. మన దేశంలో ప్రధాని మోదీ నాయకత్వంలో స్థిరమైన ప్రభుత్వం ఉంది. 2038 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించనుంది. 2047 నాటికి ప్రపంచశక్తిగా ఆవిర్భవిస్తుంది. మన దేశం పేరు మార్మోగిపోతుంది. ఇప్పటికే ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులే ఉన్నారు. దశాబ్దకాలంగా చాలా దేశాల్లో జనాభా తగ్గుతుండగా.. భారత్‌లో మాత్రమే పెరుగుతోంది. తిరుపతిలో స్పేస్ సిటీ, కర్నూలులో డ్రోన్ సిటీ, అనంతపురంలో ఏరోస్పేస్ సిటీ, విశాఖలో మెడ్‌టెక్ పార్కు తీసుకొస్తున్నాం. ప్రపంచంలో అత్యధిక వేతనాలను భారతీయులు పొందుతున్నారు. గతంలో హైదరాబాద్‌లో ఐటీని ప్రోత్సహించా. దీనితో ప్రపంచంలో తెలుగువారు ఎక్కువ వేతనాలు పొందుతున్నారు. అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్‌ను ప్రోత్సహిస్తున్నా. విశాఖలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ వచ్చింది"అని సీఎం పేర్కొన్నారు.

**బ్రహ్మోస్ క్షిపణులకు ఎంతో డిమాండ్: కేంద్రమంత్రి జితేంద్రసింగ్**

దశాబ్ద కాలంగా స్టార్టప్‌లలో భారత్ దూసుకెళ్తోందని కేంద్రమంత్రి జితేంద్రసింగ్ అన్నారు. స్పేస్ ఎకానమీలో 8వ స్థానానికి చేరుకున్నామని చెప్పారు. ఐటీ, టెలికాం రంగాల్లో పెట్టుబడులను సరళతరం చేసినట్లు వివరించారు. భారతీయ విజ్ఞాన సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. "గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో 81వ ర్యాంక్ నుంచి 38వ ర్యాంక్‌కు చేరుకున్నాం. చంద్రుడిపై ప్రయోగాల్లో భారత్ ఘన విజయాలు సాధించింది. రక్షణరంగ ఎగుమతుల్లో గణనీయ వృద్ధి సాధించాం. మన బ్రహ్మోస్ క్షిపణులకు ఇప్పుడు ప్రపంచంలో ఎంతో డిమాండ్ ఉంది. ప్రపంచానికి కొవిడ్ వ్యాక్సిన్లు అత్యధికంగా ఎగుమతి చేసిన దేశం భారత్. శాస్త్ర, సాంకేతిక రంగాలకు మోదీ హయాంలో బడ్జెట్ పెరిగింది. అంతరిక్ష రంగంలో ప్రైవేటు పెట్టుబడులను కూడా ప్రోత్సహిస్తున్నాం. కీలక ఖనిజాల విషయంలో ప్రైవేటు సంస్థలకూ అనుమతి ఇస్తున్నాం"అని జితేంద్రసింగ్ తెలిపారు.

**క్షమాగుణమే మనిషిని ఉన్నత స్థితిలో నిలుపుతుంది: మోహన్ భాగవత్**

ప్రతి ఒక్కరూ స్వయంగా కర్తవ్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ అన్నారు. విజ్ఞానశాస్త్రం, ధర్మశాస్త్రాల మధ్య వైరుధ్యమేమీ లేదని చెప్పారు. అనుభవంతో ఎంతో విజ్ఞానాన్ని సంపాదిస్తామన్నారు. "సరైన మార్గంలో పయనిస్తే ఏదైనా సాధ్యమని స్వామి వివేకానంద వంటివారు బోధించారు. మార్గం సరైనదైతే లక్ష్యాన్ని కచ్చితంగా చేరగలం. ప్రపంచం వేగంగా ముందుకెళ్తోంది.. పోటీపడాలంటే సాధన అవసరం. విద్యతో పాటు క్రమశిక్షణ కూడా అలవడాలి. క్షమాగుణమే మనిషిని ఉన్నత స్థితిలో నిలుపుతుంది. మానసికంగా సంతృప్తి లేకపోతే ఎంతపొందినా సుఖం కలగదు. మనమంతా ఈ విశ్వానికి ఎంతోకొంత రుణపడి ఉంటాం" అని మోహన్ భాగవత్ అన్నారు.

# విద్యార్థులు సమాజాన్ని, దేశాన్ని లీడ్ చేయాలి

మొదటి పేజీ తరువాయి

విజయవాడ,డిసెంబర్ 26: విద్యార్థులు సమాజాన్ని, దేశాన్ని లీడ్ చేసేలా ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ నారా భువనేశ్వరి అన్నారు. బాలికలు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ రోజు మీరు చేసే పనే రేపటి జీవితానికి దారి చూపుతుందని వెల్లడించారు. పెద్దపెద్ద నాయకులు చాలా కష్టపడి చదువుకున్నారని.. అన్ని ఉండి చదువుకునే వారిని కాకుండా పేదరికంలో ఉండి చదువుకునే వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. శుక్రవారం నిమ్మకూరులో పర్యటించిన భువనమ్మ.. గురుకుల పాఠశాల్లో విద్యార్థులతో సమావేశం నిర్వహించి.. వారితో తన బాల్య స్మృతులను పంచుకున్నారు. స్కూల్ చదువు పూర్తి చేసుకుని బయటకు వచ్చే సమయంలో జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఆంగ్లంలో ప్రతిభ కనబర్చేలా అధ్యాపకులు చూడాలన్నారు. తాను నిమ్మకూరు రావడం స్వీట్ మెమోరీ అని.. ఇది తన తాత లక్ష్మయ్య ఊరు అని తెలిపారు. చిన్నపుడు సెలవులు వస్తె అమ్మ తమను నిమ్మకూరుకు పంపేదని... వేసవి సెలవలకు ఇక్కడికే వచ్చే వాళ్ళమని చెప్పుకొచ్చారు. ఇక్కడ తన సోదరి శారద ఉండేదని.. ఆర్టీసీ బస్‌లో పామర్రు సినిమా వెళ్ళేవాళ్ళమంటూ ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కాలం మారుతుందని.. ఇప్పుడు ఫోన్, కార్లు కావాలని కోరుకుంటున్నారని అన్నారు. నాన్న ఇంటింటికీ తిరిగి పాలు అమ్మి కష్టపడి పైకి వచ్చారని.. తాము ఈ స్థాయిలో ఉన్నాము అంటే తమ తల్లిదండ్రుల కష్టమని గర్వంగా చెప్పుకున్నారు. సీఎం చంద్రబాబు కూడా చాలా కష్టపడి చదువుకున్నారని తెలిపారు. చంద్రబాబుపై నమ్మకంతో ఉమ్మడి రాష్ట్రంలో, విభజన తర్వాత సీఎంగా ఎన్నుకున్నారన్నారు. ఇంటింటికి రూ.15 వేలు ఇస్తామన్నారని.. 54 లక్షల మంది తల్లులకు తల్లికి వందనం ఇస్తున్నారని.. ఇందుకోసం రూ.10 వేల కోట్లు ఖర్చు అవుతుందని తెలిపారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఎంత సేవ చేయాలో అంత చేస్తున్నామన్నారు. తమను నమ్మి ఎంతోమంది దాతలు ముందుకు వస్తున్నారని అన్నారు.ఈరోజు ఇక్కడికి రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆనందం వ్యక్తం చేశారు. స్కూల్స్‌లో ఉన్న సమస్యలను సీఎం, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తానని భువనేశ్వరి పేర్కొన్నారు.గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. రూ.6కోట్ల నాబార్డు నిధులతో నిర్మించనున్న 30 పడకల ఆస్పత్రికి ఆమె శంకుస్థాపన చేశారు. రూ.3.5 కోట్లతో నిర్మించిన బాలుర వసతి గృహాన్ని భువనేశ్వరి ప్రారంభించారు.

# భారత క్రికెట్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ

మొదటి పేజీ తరువాయి

ఈ ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్నాడు. క్రికెట్‌లో అద్భుత ప్రతిభ కనబరిచినందుకుగాను ఈ అరుదైన గౌరవం లభించింది. విజయ్ హజారే ట్రోఫీలో ఇటీవల ఎంట్రీ ఇచ్చిన వైభవ్ సూర్యవంశీ కేవలం 36 బంతుల్లోనే సెంచరీ, 84 బంతుల్లో 190 పరుగులతో చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే. బిహార్‌కు చెందిన వైభవ్ సూర్యవంశీ దేశవాళీ క్రికెట్లో సత్తా చాటి.. రంజీల్లో అరంగేట్రం చేసిన అత్యంత పిన్న వయస్కుడి (12)గా రికార్డు సాధించాడు. అలానే ఐపీఎల్-2025లో రాజస్తాన్ రాయల్స్ తరఫు వేగవంతమైన సెంచరీ నమోదు చేయడం ద్వారా మరోసారి వార్తల్లో నిలిచాడు. గుజరాత్ టైటాన్స్ వంటి పటిష్ట బౌలింగ్ విభాగం ఉన్న జట్టుపై కేవలం 35 బంతుల్లోనే సెంచరీ చేసి.. ఐపీఎల్ చరిత్రలోనే చిన్న వయసులో ఈ ఘనత సాధించిన భారత తొలి బ్యాటర్‌గా నిలిచాడు. ప్రస్తుతం భారత అండర్-19 జట్టు తరఫున వైభవ్ ఆడుతున్నాడు. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్‌లలోనూ అండర్-19 వన్డేల్లో ఫాస్టెస్ట్ సెంచరీలు నమోదు చేశాడు. ఇటీవల అండర్-19 ఆసియా కప్-2025లోనూ, అలానే తాజాగా దేశీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీ 2025-26లోనూ వైభవ్ దుమ్ములేపాడు. బుధవారం అరుణాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో కేవలం 36 బంతుల్లోనే సెంచరీ చేసిన వైభవ్.. 84 బంతుల్లో 190 పరుగులు సాధించాడు. తద్వారా లిస్ట్-ఎ క్రికెట్‌లో అత్యంత వేగంగా 150 పరుగుల మార్కు దాటిన బ్యాటర్‌గా వరల్డ్ రికార్డును క్రియేట్ చేశాడు. ఇలా చిన్న వయసులోనే క్రికెట్‌లో సంచలనాలు సృష్టిస్తున్న వైభవ్ సూర్యవంశీని.. పిల్లలకు అందించే అత్యున్నత పురస్కారం ప్రధాన్ మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్‌తో భారత ప్రభుత్వం సత్కరించింది. రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా అవార్డు అందుకున్న వైభవ్ ఆనందాన్ని వ్యక్తం చేశాడు. బాల్ పురస్కార్‌ను 5-18 ఏళ్ల మధ్య వయసు గల పిల్లలకు సాహసం, సంస్కృతి, వాతావరణం, నవకల్పనలు, సైన్స్ అండ్ టెక్నాలజీ, సామాజిక సేవ, క్రీడలు తదితర విభాగాల్లో అందజేస్తారు.

# సాహస బాలలకు బాల పురస్కార్ అవార్డులు

మొదటి పేజీ తరువాయి

ఈ ఏడాది రాష్ట్రపతి భవన్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా బిహార్ చిన్నోడు వైభవ్ సూర్యవంశీ సహా పలువురు చిన్నారులు 'ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్'ను అందుకున్నారు. పురస్కార గ్రహీతల్లో ఒక్కొక్కరిదీ ఒక్కో కథ. వీరిలో వ్యోమప్రియ ప్రదర్శించిన సాహసం, శ్వాన్ సింగ్ ఉదారత పలువురి హృదయాలను కదిలించింది.కరెంట్ షాక్ నుంచి ఓ బాలుడిని కాపాడబోయి ప్రాణాలు కోల్పోయిన 8 ఏళ్ల చిన్నారి వ్యోమ ప్రియ తరఫున ఆమె తల్లి అర్చనా శివరామకృష్ణన్ రాష్ట్రపతి నుంచి పురస్కారం స్వీకరించారు. ఈ సందర్భంగా కుమార్తెను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. 'నా కుమార్తె తరఫున ఈ అవార్డు తీసుకుంటున్నా. అప్పుడు మా అమ్మాయికి ఎనిమిదేళ్లు. మా అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో ఉన్న పిల్లల పార్క్‌లో మిగతా చిన్నారులతో కలిసి ఆడుకుంటోంది. అక్కడ అండర్‌గ్రౌండ్ కేబుల్‌పై ఏర్పాటు చేసిన స్లైడ్‌పై ఆడుకుంటున్న ఆరేళ్ల పిల్లాడు అకస్మాత్తుగా పడిపోయాడు. ఆ చిన్నారిని కాపాడదామని వెళ్లిన నా కూతురుకు కరెంట్ షాక్ తగిలింది. ఆ ఘటనలో మా ప్రియతో పాటు ఆ బాలుడు కూడా ప్రాణాలు కోల్పోయాడు. కేబుల్ దెబ్బతిని ఉండటంతో స్లైడ్‌కు షాక్ రావడమే అందుకు కారణమైంది. అంత చిన్న వయసులోనే ధైర్యం ప్రదర్శించిన నా బిడ్డ ఇప్పుడు నేరుగా వచ్చి ఈ అవార్డు తీసుకొని ఉంటే ఎంతో సంతోషించేవాళ్లం అంటూ అర్చనా ఉద్వేగభరితంగా చెప్పారు. 2024 మేలో తమిళనాడులోని కొయంబత్తూరులో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది.'ఆపరేషన్ సిందూర్ సమయంలో ఓ పదేళ్ల బాలుడు మన సైనికులకు బాసటగా నిలిచాడు. అడగకముందే వారికి మంచినీరు, పాలు, టీ, లస్సీ.. వంటివి అందిస్తూ తనవంతు సాయం చేశాడు. అతడే శ్వాన్ సింగ్. పంజాబ్‌లోని ఫిరోజ్‌పుర్ జిల్లాకు చెందిన ఆ బాలుడి ధైర్యసాహసాలు, ఉత్సాహానికి ప్రశంసించిన సైన్యం అతడి చదువుకయ్యే ఖర్చులు పూర్తిగా భరించేందుకు ముందుకొచ్చింది. ఈ క్రమంలో తాజాగా శ్వాన్ సింగ్‌ను ఇప్పుడు బాలల పురస్కారం వరించింది. ఈ అవార్డును తాను కలలో కూడా ఊహించలేదని చిన్నారి సంతోషం వ్యక్తంచేశాడు. ఏటా డిసెంబర్ 26న వీర్ బాల్ దివస్ నిర్వహిస్తారు.

# సాఫ్ట్‌వేర్ ఉద్యోగం మానేసి.. గంజాయి తరలిస్తూ పోలీసులకు చిక్కిన యువతి

మొదటి పేజీ తరువాయి

అరెస్ట్ అయిన వారిలో బీటెక్ చదువుకొని సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేసి మానేసిన విజయనగరం జిల్లా సంతకవిటి మండలం మాడుగులపేట గ్రామానికి చెందిన గాది రేణుకగా పోలీసులు గుర్తించారు. ఆమెతో పాటు తమిళనాడుకు చెందిన సూర్య కాళిదాసు మదన్ కుమార్, ముత్తు, రావికమతం మండలం కొత్తకోట గ్రామానికి చెందిన పడ్డూరి ప్రసాద్, పాడేరు మండలం గుత్తలతపుట్టుకు చెందిన అండెంగుల రవికుమార్, చింతపల్లి మండలం లోతుగడ్డ జంక్షన్‌కు చెందిన లలిత కుమారి, జీకేమండలం పెదవలస గ్రామానికి చెందిన పొన్నగంటి మణికుమారి ఉన్నారు. నాతవరం ఎస్సై తారకేశ్వరరావు దర్యాప్తు చేస్తున్నారు.

# మా అయ్య మొగోడు.. తెలంగాణ తెచ్చిన మొనగాడు

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మా అయ్య మొగోడు.. తెలంగాణ తెచ్చిన మొనగాడు అని కేటీఆర్ అన్నారు. మా అయ్య పేరు బరాబర్ చెప్పుకుంటానని స్పష్టం చేశారు. నీ లెక్క సంచులు మోసుకుంటే నీ పిల్లలు చెప్పుకోరు అని విమర్శించారు. రేవంత్ రెడ్డిని కొడంగల్‌లో ఎమ్మెల్యేగా గెలవకుండా చేసే బాధ్యత మాది అని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి భాషను చూస్తే పిల్లలు నేర్చుకునే పరిస్థితి ఉందని అన్నారు. నేను గుంటూరులో చదువుకుంటే నీకేం బాధరా అని ప్రశ్నించారు. నేను హిందీ, ఉర్దూ, ఇంగ్లీష్ భాష నేర్చుకున్నా.... నువ్వు కూడా నేర్చుకో అని అన్నారు. నేను గుంటూరులో ఇంటర్ చదువుకున్నా.. నీ అల్లుడు ఆంధ్రోడే కదా అని ప్రశ్నించారు. ఇక చిట్టినాయుడు కాదు.. భీమవరం బుల్లోడు అని ఎద్దేవా చేశారు. పాలమూరు ? రంగారెడ్డి డీపీఆర్‌ను వెనక్కి పంపితే ఏం చేస్తున్నావని కేసీఆర్ అడిగారని తెలిపారు. 10 శాతం పనులు పూర్తి చేసి సాగునీరు ఇవ్వాలని అడిగారని పేర్కొన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా తేల్చాలని అడిగారు.. అందులో తప్పేముందని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమలు చేయమంటే రేవంత్ రెడ్డికి కోపమొస్తుందని అన్నారు. ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి అని కేటీఆర్ విమర్శించారు. ఎన్నికలకు ముందు కల్యాణలక్ష్మి కింద ఆడబిడ్డల పెళ్లికి రూ.లక్షతో పాటు తులం బంగారం ఇస్తానని సోనియాగాంధీ మీద రేవంత్ రెడ్డి ఒట్టువేశాడని తెలిపారు. మహిళలకు రూ.2500 ఇస్తానని ప్రియాంక గాంధీ మీద ఒట్టు వేశాడని గుర్తుచేశారు. ఇవన్నీ ఎగవేసి.. ఇప్పుడు కోటి మంది మహిళలకు కోటీశ్వర్లను చేస్తానంటున్నాడని మండిపడ్డారు.

కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలంటే బ్జడెట్ సరిపోతుందా అని

# భవిష్యత్తు పట్ల ఆందోళనలోబట్టి

**●మడిపల్లి గోపాలరావు**
**●సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి.**

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర డిసెంబర్ 26,

మధిర స్థానిక బోడెపూడి భవన్ నందు ఈరోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాల్ రావు మాట్లాడుతూ ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలు సిపిఎం పార్టీకి చాలా సానుకూలంగా ఉన్నాయని ఇదే సమయంలో కాంగ్రెస్ ఆశించిన ఫలితాలు పొందలేకపోయింది. కాంగ్రెస్ ఆదరణ తగ్గుతూ అదే సమయంలో సిపిఎం ఆదరణ మధిర నియోజకవర్గంలో క్రమంగా పెరుగుతోందని ఆ విషయాన్ని ముందుగా గమనించిన స్థానిక ఎమ్మెల్యే తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సిపిఎం పార్టీని ఎదుగుదలను నిరోధించాలని పోలీస్ శాఖను ఉపయోగించుకొని తొండల గోపారం గ్రామపంచాయతీ పరిధిలోని సిపిఎం పార్టీ కార్యకర్తలపై సాధారణ ఘర్షణ సాకుగా చూపి 8 మంది వ్యక్తులపై హత్యాయత్నం తీవ్రమైన నేరాన్ని మోపి పండగ రోజు అర్ధరాత్రి రిమాండ్ చేయడం వల్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి రాజకీయ ప్రత్యర్థులుగా ఉన్న వారిని ఇబ్బందులు గురిచేసి కాంగ్రెస్ పార్టీ




బలాన్ని పెంచడం సాధ్యమవుతుందని అపోహలో ఉన్నారని అన్నారు. ఘటనతో సంబంధంలేని 70 సంవత్సరాల వృద్ధుడిని ఇద్దరు రైతులని ప్రభుత్వ ఉద్యోగులని నిరుద్యోగులని తమకు వ్యతిరేకంగా వార్తలు రాస్తున్నాడనే నేపంతో ఓ విలేకరిని ఈ అక్రమ కేసులో ఇరికించి నిర్దాక్షిణ్యంగా రిమాండ్ చేయడం గ్రామంలో ప్రతి ఒక్కరు గమనిస్తున్నారుబోనకల్ మండలం ఆలపాడు గ్రామంలో అధికార పార్టీ నాయకుల దాడిలో తలకు నాలుగు కుట్లు ఇద్దరు వ్యక్తులకు పండ్లు ఇరిగినాయి గాయాలు అయినాయి వారిపై చట్టపరమైన చర్య తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే వారు చేసిన ఫిర్యాదును కనీసం పోలీస్ ఎఫ్ఐఆర్ చేయలేదు, అదే గ్రామంలో మరుసటి రోజు ముగ్గురు వ్యక్తులు మధ్య జరిగిన ఘర్షణలో 9 మంది పై నాన్బెయిలబుల్ కేసులు నమోదు చేయడం ఏంటని ప్రశ్నించారు? ఈ ఘర్షణలో ఎవరైనా తీవ్రమైన గాయాలు ఏర్పడ్డాయా హత్యాయత్నం కేసులు ఎలా నమోదు చేస్తారు పోలీసులను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా ఉపయోగించుకోవడం ఏమిటని ప్రశ్నించారు? మధిర నియోజకవర్గంలో పలు గ్రామాలలో బట్టి విక్రమార్క ప్రోత్బలంతోనే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రత్యర్థి పార్టీలపై దాడులకు తెగబడుతున్నారు సిపిఎం పార్టీ నాయకులను హత్య చేసిన కేసును అంగుళం కూడా ముందుకు నడపని బట్టి విక్రమార్క సాధారణ ఘర్షణలపై సిపిఎం పార్టీ కార్యకర్తలపై హత్యాయత్నం కేసులు బనాయించడం ద్వారా సిపిఎం ఎదుగుదలను అడ్డుకోవాలని అనుకోవడం అవగాహన లోపమే అవుతుంది. కాంగ్రెస్ కార్యకర్తల చేతిలో హత్యకు గురైన సిపిఎం పార్టీ నాయకులు ప్రాతినిధ్యం వహిస్తున్న గ్రామాలలో కాంగ్రెస్ కి ప్రజలు గ్రామపంచాయతీ ఎన్నికల్లో బలమైన గుణపాఠాన్ని నేర్పిన అదే మూర?పు పోకడతో పోవడం ఏమిటని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి వ్యతిరేకంగా పోలీస్ వ్యవస్థ లొంగుబాటుకు నిరసనగా పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని చట్టాన్ని తన చేతుల్లోకి తీసుకొని ప్రజలపై పెంచుతున్న నిర్బంధాన్ని తిప్పికొట్టేందుకు సిపిఎం పోరాడుతుందని ఈ పోరాటానికి నియోజకవర్గంలోని ప్రజాస్వామ్యకు వాదులందరూ మద్దతు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు మంద సైదులు డివిజన్ నాయకులు పాపినేని రామ నరసయ్య పట్టణ కార్యదర్శి పడకండి మురళి మల్లారం మాజీ సర్పంచ్ మందడపు ఉపేందర్ రావ్ తేలపోలు రాధాకృష్ణ పెంటి వెంకట్రావు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు

# అయోధ్య సీతారామునిగా భక్తులకు దర్శనం ఇస్తున్న భద్రాద్రి రాముడు.

జన సముద్రం న్యూస్ డిసెంబర్ 26 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.

ముక్కోటి ఏకాదశి ఉత్స వాలు, దశావతార మహోత్సవాల సందర్భంగా7 వ రోజు శుక్రవారం అయోధ్య సీతారామునిగా భక్తులకు దర్శనం ఇచ్చారు భద్రాద్రి సీతారాములు.

అరణ్యవాస సమయంలో దండకారణ్య ప్రాంతమైన భద్రాద్రి గోదావరి నది తీర ప్రాంతంలో పర్యటించారు సీతా రామలక్ష్మణులు. ఆ సమయంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనం కోసం దండకారణ్య ప్రాంత మైన భద్రాద్రిలో మహోన్నత రామ భక్తుడైన భద్ర మహర్షి తపస్సు చేసిన కారణంగా ఈ ప్రాంతా నికి భద్రాద్రి, భద్రగిరి, కాలక్రమేణా భద్రాచలం గా ప్రసిద్ధి చెందినది. జగద్గురు శ్రీ శ్రీ శ్రీ ఆదిశంకరాచార్య స్వామి వారు తన భరతఖండ పర్యటనలో భద్రాచలం ప్రాంతంలో కూడా పర్యటించి శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు. వామాంకస్థిత జానకి పరిలసత్ కోదండ దండం కరే,చక్రం చోర్ధ్వకరేణ బాహు యుగలే, శంఖం శరం దక్షిణే, బిభ్రాణం జలజాత పత్రనయనం భద్రాద్రి మూర్తి స్థితం, కేయూరాది విభూషితం రఘు పతిమ్.సౌమిత్రి యుక్తం భజే అంటూ భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామివారిని పూజించారు జగద్గురు ఆదిశంకరాచార్య స్వామి వారు. అటు పిమ్మట పోకల దమ్మక్క, భక్త రామదాసు, కబీర్దాస్ మొదలగు భక్తుల ద్వారా భద్రాచలంలో మహోన్నత రామాలయం



నిర్మాణం కావడం జగమెరిగిన సత్యమే. ఇటువంటి మహోన్నతమైన భద్రాచలం దివ్య క్షేత్రంలో ప్రతి ఏటా జరుగుతున్న వైకుంఠ ఏకాదశి, దశావతార ఉత్సవాలలో భాగంగా శుక్రవారం శ్రీరామావతారంలో భద్రాద్రి రాముని దర్శించుకున్న భక్తులు ఉభయ తెలుగు రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్య ఐశ్వర్యాలతో అభివృద్ధి చెందాలని శ్రీరాముని ప్రార్థిస్తూ జై శ్రీరామ్ జై జై భద్రాచలం సీతా రామ్ అంటూ పెద్ద పెట్టున స్వామివారిని ప్రార్థించారు.

# ముదిరాజ్ సర్పంచుల సన్మాన సభను విజయవంతం చేయాలి..

**భువనగిరిలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ**

యాదాద్రి భువనగిరి జిల్లా జన సముద్రం న్యూస్ :

ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో గెలుపొందిన ముదిరాజ్ సర్పంచులకు హైదరాబాదులోని రవీంద్రభారతిలో జరిగే ముదిరాజ్ సర్పంచ్ల సన్మాన సభను జయప్రదం చేయాలని ముదిరాజ్ సమన్వయ కమిటీ నాయకులు పిట్టల అశోక్, పిట్టల బాలరాజు, గుర్రాల శివ నాగేందర్ లు పిలుపునిచ్చారు. శుక్రవారం భువనగిరి క్లబ్ ఆవరణలో సన్మాన సభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా గెలుపొందిన ముదిరాజ్ సర్పంచులకు తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 30న హైదరాబాదులోని రవీంద్రభారతిలో ఘనంగా సన్మానించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, క్రీడలు, యువజన మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్, ముదిరాజ్ కోపరేటివ్ సొసైటీస్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ బొర్రా



జ్ఞానేశ్వర్ ముదిరాజులు హాజరవుతారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గెలుపొందిన ముదిరాజ్ సర్పంచులు సన్మాన సభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు కుక్కదువు సోమయ్య, సాదు విజయకుమార్, ఉడుత భాస్కర్, ఎనబోయిన జాంగిర్, బోయిని బాలయ్య, చాగంటి నరసింహ, బిస్కుంట సత్యనారాయణ, దిడ్డికాడి భగత్, గుర్రాల మల్లేష్, డొప్ప వెంకటేష్, జిన్న మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# పవర్ ప్లాంట్ లో స్థానికులకే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి,

**●పెగడపల్లి సర్పంచ్ రామగిరి రామన్న,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 26:

జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో స్థానిక నిరుద్యోగ యువకులకు ఉద్యోగావకాశాలు కల్పించి,ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థను బలపరచాలని ఎస్టిపిపి యాజమాన్యాన్ని పెగడపల్లి సర్పంచ్ రామగిరి రాము కోరారు. శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి సర్పంచ్ రామగిరి రాము , జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఈడి, చెన్నకేశవుల చిరంజీవిని



మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని,ప్లాంట్ ప్రభావిత గ్రామమైన పెగడపల్లిలో మౌలిక వసతులు కల్పించాలని, ప్లాంట్ అధికారులను కోరినామని తెలిపారు.దీనిపై ప్లాంట్ ఈడి. చెన్న కేశవుల చిరంజీవి, సానుకూలంగా స్పందించారని చెప్పారు. స్థానికులకు ప్రాధాన్యత నిచ్చే విధానాలను పటిష్టంగా అమలు చేసేలా స్థానిక సర్పంచ్ గా కృషి చేస్తానని పేర్కొన్నారు. పలు స్వచ్ఛంద సంస్థల ద్వారా ప్లాంటులో స్థానికులకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి,ఉపాధి అవకాశాలు మెరుగు పడేందుకు పాటుపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ గౌడ్, మల్ల గౌడ్, దుస్సా భాస్కర్, చిలకాని శ్రావణ్ కుమార్, అంజిరెడ్డి, ప్రభాకర్, మల్లారెడ్డి, మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రధాన సలహా దారుడు వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుక

**●వృద్ధాశ్రమంలో పండ్లు బ్రేడ్స్ పంపిణీ**

యాదాద్రి భువనగిరి జిల్లా జన సముద్రం న్యూస్:





ప్రభుత్వ ప్రధాన సలహా దారుడు వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుక సందర్భంగా వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి పండ్లు బ్రేడ్స్ పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు ముదిరాజ్. , యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో అనాథ ఆశ్రమం వృద్ధులకు వికలాంగులకు పండ్లు పంపిణీ బ్రెడ్ పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పిట్టల బాలరాజు మాట్లాడుతూ ప్రియతమ నాయకులు వేం నరెందర్ రెడ్డి ప్రతినిత్యం ప్రజలకు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కార దిశగా పని చేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేయడానికి గ్రామస్థాయిలో ప్రత్యక్షంగా ప్రజలతో మమేకం అవుతూ కాంగ్రెస్ పార్టీని అన్ని జిల్లాలలో సమన్వయం పరుస్తూ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు సమస్యలు వివరించిన సమస్యను పరిష్కరించే దిశగా పనిచేస్తున్నారని అన్నారు. పేద ప్రజల కోసం ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రజలకు మేలు చేసే విధంగా మహిళలకు ఉచితంగా ఫ్రీ బస్సు, 200 యూనిట్స్ కరెంట్, రైతు రుణమాఫీ, రేషన్ కార్డులు సన్నబియ్యం ప్రజా పాలనలో అందిస్తున్న ఎన్నో కార్యక్రమాలు తీసుకుంటున్న ప్రభుత్వం మన ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలు కొరకు ఉచిత వైద్యం 10 లక్షల వరకు ఇందిరమ్మ ఇండ్లు ఖాలి స్థలాలు ఉన్నవారికి ఐదు లక్షల రూపాయలు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు మేలు చేసే విధంగా పనిచేస్తున్న నాయకుడుగా రాబోయే రోజుల్లో మరెన్నో పథకాలు అమలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. వేం నరేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించాలని శ్రీ యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా అధ్యక్షులు సామల రవీందర్, జిల్లా జనరల్ సెక్రెటరీ షేక్ వాజిద్, భువనగిరి పట్టణ సేవాదళ్ అధ్యక్షులు దా కూర్ ప్రకాష్, జిల్లా కార్యదర్శి సేవాదళ్ నల్లమాస రవి, బ్లాక్ కాంగ్రెస్ సేవాదళ్ కార్యదర్శి బత్తిని జితేందర్, ఆంజనేయులు శ్రీనివాస్, రాజశేఖర్, సురేందర్ రాజు గౌడ్, అంకం రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూలు జిల్లా పాలెం గ్రామం ఆంజనేయ స్వామి అర్చకులు సురేష్ శర్మ పై ఆలయ ధర్మకర్త చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్న బ్రాహ్మణ, పురోహిత సంఘాలు.

జన సముద్రం న్యూస్ డిసెంబర్ 26 బ్యూరో చీఫ్.టెంపుల్ టౌన్ భద్రాచలం.

సర్వేజనా సుఖినోభవంతు అని కోరుకుంటూ భక్తుల క్షేమం కొరకు భగవంతుని సేవలో పాల్గొంటున్న అర్చకులపై నాగర్ కర్నూలు జిల్లా పాలెం గ్రామం లోని ఆంజనేయ స్వామి వారి దేవాలయ ధర్మకర్త వెంకటేశ్వర రెడ్డి ఆలయ పూజారి సురేష్ శర్మ పై దాడి చేయ డాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు

భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం వారు తెలిపారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ & పోలీస్ వారికి విజ్ఞప్తిచేస్తున్నట్లు గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘంరాష్ట్ర అధ్యక్షులురామావఝులరవికుమార్, రాష్ట్ర కార్యదర్శి బి. రామాచార్యులు పేర్కొన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని బ్రాహ్మణ సంఘాలు డిమాండ్



చేస్తున్నట్లు వారు తెలిపారు

# డిండి సర్పంచ్ రవిని సన్మానించిన క్రికెట్ క్లబ్ సభ్యులు

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 26: డిండి :-

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రానికి నూతన సర్పంచిగా ఎన్నికైన నల్లగంతుల రవిని స్థానిక డిండి క్రికెట్ క్లబ్ (డిసిసి) ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ రవి మాట్లాడుతూ తన యొక్క గుర్తింపు డిండి క్రికెట్ క్లబ్ నుండే వచ్చిందని,పూర్వ అనుభవాలను తెలియజేశారు.క్రికెట్ క్లబ్ కి తన




వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి సభ్యులు ఎంఏ కలీం,ఏటి కృష్ణ,జయవర్ధన్,గడ్డమీది సాయి, కిట్టు,ప్రశాంత్ చారి, రవిశంకర్, మహమ్మద్ ఖాద్రి,బాల్ రాజు, శోభన్ చారి, గుద్దటి సాయి, వంశీ, శ్యామ్, అంజి, ప్రవీణ్,హుస్సేని తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 28 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ అలవాల రవి

గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో ని సెంటినరి బాప్టిస్టు చర్చి లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి క్రిస్మస్ ఆరాధన కు పెద్ద సంఖ్య లో భక్తులు లు హాజరై క్రీస్తు ను ఆరాదించారు

ఈ వేడుకలలో ముఖ్య అతిగా పొనుగోడు గ్రామ సర్పంచి కటికం వేణు గారు హాజరై భక్తులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియ చేశారు క్రైస్తవులకు అండగా ఉంటానని ప్రభుత్వ పరంగా క్రైస్తవుల అబివృద్ధి తమవంతు గా కృషి చేస్తానని హమి ఇచ్చారు సంఘ కాపరి పాస్టర్ కె జె ఉదయ్ బాబు క్రిస్మస్



సందేశం అందించారు

సంఘ పెద్ద లు యూత్ కమిటీ వారు సర్పంచిని సన్మానించారు

# టిజిఎస్ ఆర్టీసి మేనేజింగ్ డైరెక్టర్ గారితో జెఎసి నాయకుల భేటీ

ఆర్టీసి కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోరుతూ గౌరవ వైస్ ఛైర్మన్ %ఉ% మేనేజింగ్ డైరెక్టర్ గారిని టిజిఎస్ ఆర్టీసి జెఎసి ఛైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ ఛైర్మన్ ఎం.థామస్ రెడ్డి, కో కన్వీనర్లు కత్తుల యాదయ్య, సుద్దాల సురేష్ లు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 22 డిమాండ్లతో కూడిన అంశాలపై సుదీర్ఘంగా ఎండి గారితో చర్చించినట్లు తెలిపారు. వాటిలో 2017 వేతన సవరణకు చెందిన అలవెన్సులను పెంచి చెల్లించుటకు ఎండి గారు సానుకూలంగా స్పందించారన్నారు. అలాగే కారుణ్య నియామకాలను 3 సంవత్సరాల పాటు కన్సాలిడేటెడ్ పే కింద పని చేసే విధానాన్ని 2 సంవత్సరాలకు మారుస్తామని, 2021 వేతన సవరణను వీలైనంత త్వరలో అమలు చేయడానికి ప్రయత్నం చేస్తామని అన్నారన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు వీలైనంత త్వరగా చెల్లిస్తామని, మహాలక్ష్మి పథకంలో ప్రయాణిస్తున్న మహిళలకు స్మార్ట్ కార్డు ఇవ్వడానికి సుముఖత వ్యక్తం చేశారన్నారు. మరియు కార్మికులపై





పనిభారాలు తగ్గిస్తామని, జనం లేని రూట్లలో కిలోమీటర్లను తగ్గిస్తామని, కారుణ్య నియామకాల వయో పరిమితిని 44 సంవత్సరాలకు పెంచడానికి బోర్డు అనుమతి కోరుతామని తెలిపారన్నారు. యూనియన్ల పునరుద్ధరణ అంశం యాజమాన్యం పరిధిలో లేదని, ప్రభుత్వం అనుమతితో యూనియన్ల కార్యకలాపాలను అనుమతిస్తామని అన్నారు. తార్నాక హాస్పిటల్ లో పేషెంట్ తో వచ్చే అటెండెంట్స్ కి మౌలిక సౌకర్యాలు కల్పిస్తామని, త్వరలో విశ్రాంతి భవనం నిర్మించి అందులో డైనింగ్ హాల్ ను ఏర్పాటు చేస్తామని అన్నారు. ఆర్టీసి ఆదాయానికి గండి కొడుతున్న అక్రమ ప్రైవేట్ వాహనాల రవాణాను అరికట్టేందుకు తగు చర్యలు చేపడతామన్నారు. అలాగే యాజమాన్యం పరిధిలో ఉన్న సమస్యలన్నింటిని ఒక్కొక్కటిగా పరిష్కరించటానికి ప్రయత్నిస్తామని జెఎసి నాయకులకు హామీ ఇచ్చినందుకు మేనేజింగ్ డైరెక్టర్ గారికి వారు ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎన్.కమలాకర్ గౌడ్, జె.రాఘవులు, బుద్ధ విశాల్, ఎం.ఎ.మజీద్, జి.రాములు, జి.రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ మండల సర్పంచుల ఫోరం కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక .





## అధ్యక్షులుగా జక్కా రాఘవేందర్ రెడ్డి ..

**యాదాద్రి భువనగిరి జిల్లా జన సముద్రం న్యూస్:**
బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో భువనగిరి మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో.మండల సర్పంచుల ఫోరం ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది.సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులుగా జక్కా రాఘవేందర్ రెడ్డి. మండల సర్పంచ్ల పోరం ఉపాధ్యక్షులుగా: కటికే జంగయ్య యాదవ్కాశపాక శ్రీరామ్నాగేల్లి గిరిజా రమేష్ గౌడ్ ప్రధాన కార్యదర్శి: ర్యాకల సంతోష శ్రీనివాస్ కార్యదర్శి లు:బోయిని కళ పాండు కంకల లలిత కిష్టయ్యసంయుక్త కార్యదర్శిలు:కొండూరు ధనమ్మ సత్యనారాయణ గౌడ్,తోటకూరి శంకరయ్య,కోశాధికారి:పడాల వెంకటేశ్వర్లు, కార్యవర్గం సభ్యులుగా:,గోద రమాదేవి శ్రీనివాస్ గౌడ్,గాదే యశోదకమ్మగాని మనోహర నరసింహ గౌడ్ఇట్టి మండల సర్పంచ్ ల ఫోరం ను ఏకగ్రీవంగా ఎన్నికైన చేస్తూ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు ప్రకటించడం జరిగింది. వారు మాట్లాడుతూ ఇట్టి ఎన్నిక ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న భువనగిరి మండల సర్పంచ్ లందరికీదరికీ ప్రత్యేక



ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నీల ఓం ప్రకాష్ గౌడ్ మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణ గౌడ్,మాజీ సింగిల్ విండో చైర్మన్లు ఎడ్ల సత్తిరెడ్డి,బల్గూరి మధుసూదన్ రెడ్డి నాయకులు.. కేశపట్నం రమేష్,గోద శ్రీనివాస్ గౌడ్,బోయిని పాండు,కంకల కిష్టయ్య,సుబ్బూరు రమేష్,ర్యాకల శ్రీనివాస్ నోముల మహేందర్ రెడ్డి,కమ్మగాని నరసింహ గౌడ్,మధు రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కొండ అన్వేష్ కుమార్ పవిత్ర దంపతులు 300 మందికి అన్నదానం

**జనసముద్రం న్యూస్ డిసెంబర్ 28**
**సూర్యపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ అలవాల రవి**

జై లక్ష్మీనరసింహ పడగరాయి గుట్ట లక్ష్మీనరసింహ దేవాలయంలో ఈరోజు ధనుర్మాసంలో శుక్రవారం సందర్భంగ నరసింహమూర్తి నరసింహచార్యులు గారి ఆధ్వర్యంలో అభిషేకములు జరిగినవి అలాగేహుజుర్నగర్ శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం అధ్యక్షుడు పోలిశెట్టి వెంకటేశ్వర్లు గారి ఆధ్వర్యంలో శ్రీ గోదా అమ్మవారికి తిరుప్పావై సేవా కాలము కుంకుమ పూజ ఒడిబియ్యము సారె సుమారు వందమంది భక్తులచే అమ్మవారి సమర్పించడం జరిగింది అలాగే మన సర్పంచ్ ఎన్నికలలో గెలిచిన అభ్యర్థులు సింగారం సర్పంచ్ వీరారెడ్డి గారికి



నల్లబండగూడెం సర్పంచ్ గోపి గారికి కాసారి గూడెం సర్పంచ్ నరసింహారావు గారికి ఆశీర్వచనము సన్మానం జరిగినది . ఈరోజు అన్నదానమునకు ఇచ్చిన దాతలు కొండ అన్వేష్ కుమార్ పవిత్ర దంపతులు ఎర్రవరం వాస్తవ్యులు అలాగే అనంతరపు సీత రామలక్ష్మి పురం గారు ఇచ్చినారు సుమారు300 మందికి అన్న ప్రసాదం జరిగినది ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కృష్ణారెడ్డి గారు పద్మావతి కార్యదర్శి పోనుగుపాటి వెంకటేశ్వర్లు శాంత కుమారి కోశాధికారి గుర్రం వెంకటరెడ్డి రేణుక ఉపాధ్యక్షులు సర్వయ్య కోటేశ్వరరావు మంగమ్మ గారు మరియు పొనుగుపాటి శ్రీనివాస్ పోలిశెట్టి ఝాన్సీ రాణి కరుణాకర్ కోటేశ్వరరావు సైదులు విజయలక్ష్మి శ్రీధర్ రామారావు సావిత్రి ఉపేందర్ రాజ్యలక్ష్మి వెంకటేశ్వర్లు రాజేశ్వరి లక్ష్మి నరేష్ తదితరులు పాల్గొన్నారు

# చైనా మంజా కాదు, అది మృత్యు మంజా నిషేధిత మంజాకు దూరంగా ఉండండి: మల్కాజిగిరి సీఐ సత్యనారాయణ

## నిషేధిత చైనా మంజాను విక్రయిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసిన మల్కాజ్గిరి పోలీసుల ..

**మేడ్చల్, మల్కాజిగిరి**
**26 డిసెంబర్ (జనసముద్రం న్యూస్)**
మల్కాజ్గిరి పోలీసులు విధుల్లో ఉన్న సమయంలో గౌతమ్ నగర్ ప్రాంతంలో నిషేధిత మోనో గోల్డ్ (చైనా) మంజాను అక్రమంగా నిల్వ చేసి, అధిక ధరలకు విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందింది. సమాచారం మేరకు పోలీసులు వెంటనే తనిఖీలు నిర్వహించగా, ఆర్. శివ కుమార్, తండ్రి పేరు బాలరాజు, వయస్సు 22 సంవత్సరాలు, వృత్తి: డెలివరీ బాయ్, నివాసం అడ్డగుట్ట, చిట్టలూరి కల్యాణ్, తండ్రి పేరు సోమయ్య, వయస్సు 23 సంవత్సరాలు, వృత్తి డెలివరీ బాయ్, నివాసం అడ్డగుట్ట,



మరో వ్యక్తి అక్రమంగా చైనా మంజాను కలిగి ఉన్నట్లు గుర్తించబడింది. ఈ మేరకు సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టారు. నిందితుల వద్ద అక్రమంగా కలిగి ఉన్న నిషేధిత చైనా మంజాను స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం చైనా మంజా తయారీ, నిల్వ, రవాణా విక్రయం పూర్తిగా నిషేధించబడినవి అని దీనిని కలిగి ఉండటం గానీ, విక్రయించడం గానీ చట్టపరంగా నేరం అని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని మల్కాజ్గిరి పోలీసులు హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సైలు సునీల్ కుమార్, కృష్ణ , స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# చలో కలెక్టరేట్ ను విజయవంతం చేద్దాం

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (నవంబర్ 26)**
252 జీవోను సవరించే వరకు పోరాటం ఆగదు.జర్నలిస్టులు హక్కులను కాల రాస్తామంటే సహించేది లేదు.
టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా వేములవాడ,డిసెంబర్ 26 : తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టి యు డబ్ల్యూ జే హెచ్ 143 రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తలపెట్టిన ఈనెల 27న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టి యు డబ్ల్యూ జే రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా పిలుపునిచ్చారు. వేములవాడ పట్టణంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం విడుదల చేసిన నూతన జీవో 252 వర్కింగ్



జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా ఉందని మండిపడ్డారు. నూతన జీవో ప్రకారం డెస్క్ జర్నలిస్టులు, కేబుల్ జర్నలిస్టులకు తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల హక్కులను సంక్షేమాన్ని కాలరాసే విధంగా ప్రభుత్వం అనుసరించినట్లయితే సహించేది లేదని ధ్వజమెత్తారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులను గత ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో విస్మరించారన్నారు. మెజారిటీ జర్నలిస్టుల సహకారంతో అధికారంలోకి వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం అంతకంటే దారుణంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. నూతనంగా విడుదల చేసిన జీవో నెంబర్ 252 ను వెంటనే సవరించని యెడల రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ నేతృత్వంలో ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృత పరుస్తామని హెచ్చరించారు. అదేవిదంగా ఎల్లారెడ్డిపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పంజ సంపత్ కుమార్ ఎల్లారెడ్డిపేట లో మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్ట్ లకు అనుకూలంగా జి ఓ ను సవరించాలని ప్రభుత్వన్ని కోరారు ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు రేగుల రాంప్రసాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొలిపాక నరసయ్య ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు సయ్యద్ అలీ. అబ్దుల్ జబ్బర్ దేబ్బేటి ప్రవీణ్ చేకూర్తి నవీన్ లు పాల్గొన్నారు.

# కేటీఆర్ చల్మెడ చిత్రపటాని పాలాభిషేకం చేసిన ఆటో కార్మికులు

**జనసముద్రం న్యూస్ డిసెంబర్ 26**
**రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ రిపోర్టర్ రెడ్డి మల్లనర్సయ్య**

కోనరావుపేట మండలం నిమ్మ పెల్లి గ్రామంలో ఈరోజు కేటీఆర్ చల్మెడ లక్ష్మీనరసింహారావు చిత్రపటానికి పాలభిషేకం చేయడం జరిగింది ఆటో కార్మికులకు అండగా కేటీఆర్ ప్రమాద బీమా ప్రీమియం అదేవిధంగా ఆటో కార్మికులకు అండగా ఆరోగ్య బీమా చెలిమడ లక్ష్మీనరసింహారావు అందించడం జరిగింది ఇందుకుగాను కేటీఆర్ చల్ మెడ చిత్రపటాలకు పాలభిషేకం చేసి సంతోషంగా పటాకులు కాల్చడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య బిఆర్ ఏస్ సీనియర్ నాయకుడు రాజన్న సిరిసిల్ల జిల్లా బొల్లి రామ్మోహన్ నిమ్మ పెల్లి మాజీ సర్పంచ్ కదిరి ఉప సర్పంచ్ దొంతర వేణి శ్రీనివాస్ గౌడ్ టిఆర్ఎస్ గ్రామ శాఖ



అధ్యక్షుడు వెంగల్ తిరుపతి గౌడ్ రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షుడు గోగు ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

# వింత వ్యాధితో వీధుల్లో కుక్కల విహారం

- ప్రజల్లో భయాందోళనలు
- మున్సిపల్ అధికారులు స్పందించాలి
- -జిట్ట కుమార్ బీజేపీ పట్టణ ఉపాధ్యక్షులు

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**
చొప్పదండి పట్టణంలోని పలు ప్రాంతాల్లో వింత వ్యాధితో బాధపడుతున్న వీధి కుక్కలు స్వేచ్ఛగా తిరగడం ప్రజల్లో తీవ్ర ఆందోళనకు దారి తీస్తోంది. ముఖ్యంగా కొన్ని కుక్కలు తీవ్రమైన చర్మ వ్యాధులు, గాయాలతో ఉండటంతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు.



పిల్లలు, వృద్ధులు, మహిళలు రోడ్లపై బయటకు రావాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. వ్యాధిగ్రస్త కుక్కల వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ తక్షణమే స్పందించి వెటర్నరీ విభాగంతో సమన్వయం చేసుకొని ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. వ్యాధిగ్రస్త కుక్కలను గుర్తించి పట్టుకొని చికిత్స అందించడంతో పాటు, వ్యాధి మరింత వ్యాపించకుండా నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.
ప్రజల భద్రతతో పాటు మూగజీవుల సంరక్షణ కూడా మున్సిపాలిటీ బాధ్యతేనని, ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# యూత్ కాంగ్రెస్ నాయకుడు ఎర్రోళ్ల చైతన్యకు జన్మదిన శుభాకాంక్షలు



**ఎల్కతుర్తి డిసెంబర్ 26(జనసముద్రం)**
హుస్నాబాద్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య జన్మదినాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చైతన్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాతో సన్మానించి స్వీట్లు తినిపించారు.ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలిగేటి ఇంద్రసేనారెడ్డి,ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజీ,యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రటరీ మండ సుమన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం పరామర్శ

**చొప్పదండి(జనసముద్రం న్యూస్)**
మండలంలోని కాట్నపల్లి గ్రామానికి చెందిన చిందు కళాకారుడు గజ్జెల నగదరయ్య అనారోగ్యంతో మృతి చెందగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గారి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. భవిష్యత్తులో వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గాజంగి రాములు, కట్టేకోల శ్రీనివాస్, గుర్రం వేణు, చీకటి స్వామి గౌడ్, గజ్జెల లక్ష్మినరసయ్య, గజ్జెల మురళి, గజ్జెల శ్రీనివాస్ తదితరులు



పాల్గొన్నారు.

# డి.ఏ. ల ముచ్చట లేక పోవడం తో ఉపాధ్యాయుల అసంతృప్తి

**●టి.జి.బి.టి.యఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రాం.రాజయ్య ఆవేదన**

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 26 డిసెంబర్





తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు రావల్సిన నాలుగు బకాయి డీఏ లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని టి.జి.బి.టి.ఎఫ్.రాష్ట్ర అధ్యక్షుడు రాం.రాజయ్య మాట్లాడుతూ ఒక ప్రకటనలో "డిమాండ్" చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి ఫీజు రీయెంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ ను కూడా విడుదల చేయాలని కోరారు. సకాలంలో విడుదల చేయకపోవడంతో నిరుపేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తద్వారా ఆ విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారు. ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు ఫీజుల కోసం వారి తల్లిదండ్రులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యార్థుల కలలను నిర్వీర్యం చేశారు. ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు సంబంధించిన 4 డీఏలనుసకాలంలో అందజేయకపోవడంతో ఉద్యోగులు,ఉపాధ్యాయులు తీవ్ర కలత (ఆందోళన) చెందారు. ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో ప్రత్యేక చొరవ చూపాలని, వారి కలలను సాకారం చేయాల్సిన ఆవశ్యకత ప్రభుత్వం పై ఎంతైనా ఉందనిఈ రకంగా రాం.రాజయ్య మాట్లాడుతూ ఒక ప్రకటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు.

# కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలి

జన సముద్రం న్యూస్ : డిసెంబర్ 26 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)




కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కూలీ, ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలని శుక్రవారం రోజు కార్మిక,రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్దపల్లి ఐటిఐ గ్రౌండ్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా నాయకులు వై, యాకయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ,,,, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 2025 విద్యుత్తు సవరణ బిల్లు పేరుతో డిస్కములను ప్రైవేటు వారికి అప్పగించి రైతులకు అందుతున్న ఉచిత విద్యుత్తును, గృహ జ్యోతి పథకం లబ్ధిదారులను, సబ్సిడీ పొందుతున్న ప్రజలకు అన్యాయం చేసింది, ఉపాధి హామీ చట్టాన్ని తొలగించి గ్రామీణ పేదల నోటికాడి బుక్కను లాక్కుంది, కార్మికులను యజమానులకు బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్స్ ను అమలు చేస్తూ నోటిఫికేషన్ ఇచ్చింది, విత్తన చట్టం పేరుతో రైతుల ఉసురు పోసుకుంటుంది, ఇన్సూరెన్స్ రంగంలో 100% విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించి సామాజిక భద్రత దెబ్బ తీసింది, అను విద్యుత్తు కేంద్రాల ఏర్పాటుకు విదేశీ కంపెనీలకు అనుమతి ఇచ్చి దేశ ప్రజల రక్షణను గాలికి వదిలింది. ఈ విధానాలతో దేశ ఆర్థిక సార్వభౌమత్వం, అభివృద్ధి దెబ్బతింటాయి, అందుకని ఈ దేశ వ్యతిరేక విధానాలను విడనాడాలని డిమాండ్ చేశారు, లేకుంటే ఈ విధానాలకు వ్యతిరేకంగా గ్రామ, వార్డు స్థాయిలో కార్మికులను, రైతులను, వ్యవసాయ కూలీలను, ప్రజానీకాన్ని చైతన్యవంతం చేసి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మంద రాజేందర్, రైతు సంఘం నాయకులు దుర్గయ్య, సిఐటియు నాయకులు వేల్పుల కుమారస్వామి, ఎన్, బిక్షపతి, మెండే శ్రీనివాస్, డి, కొమరయ్య, జి, జ్యోతి, సిపెల్లి రవీందర్, ఎండి, కాజా , ఎస్, వెంకట స్వామి, ఎన్, నరసయ్య, ఎండి, యాకుబ్, గట్టయ్య, రాజమౌళి,రాజేశ్వర్, వెంకటేశ్వర్లు, ప్రసాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞాన మార్గ స్థాపన కోసమే త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

**●దైవత్వాన్ని ఆధ్యాత్మిక తత్వాన్ని ప్రతి ఒక్కరు పెంపొందించుకోవాలి**

**●ప్రబోధా సేవా సమితి హుజురాబాద్ శాఖ ఎల్కతుర్తి శాఖ**

జనసముద్రం న్యూస్ సిరిసిల్ల డిసెంబర్ 26



దైవత్వాన్ని ఆధ్యాత్మిక తత్వాన్ని ప్రతి ఒక్కరు పెంపొందించుకోవాలి త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ ఎల్కతుర్తి కమిటీల ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. కృష్ణ సార్ ని కలిసి సంక్రాంతి సెలవుల సందర్భంగా ఏడు రోజుల పెద్ద ప్రచారం కొరకు సీఐ కృష్ణని కలిసి ప్రచారం కొరకు పర్మిషన్ తీసుకోవడం జరిగింది త్రైత సిద్ధాంత భగవద్గీత త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంధముల ప్రచార కార్యక్రమాన్ని ఇంటింటా నిర్వహిస్తామని ఈ సందర్భంగా హుజురాబాద్ శాఖ అధ్యక్షుడు ఎల్కతుర్తి శాఖ అధ్యక్షుడు తెలియజేశారు. రెండు కమిటీల అధ్యక్షులు మాట్లాడుతూ, శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి వారు మూడు మతముల గ్రంథములు తెలుగులో రాసి అందులో సారాంశం ఒకటేనని త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథాల ద్వారా ప్రతి మతంలో ఒకే సిద్ధాంతం ఇమిడి ఉందని అన్ని గ్రంథాలలో చెప్పబడిన ధర్మం ఒకటేనని వారు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ కర్మయోగము విశిష్టత త్రైత సిద్ధాంత జ్ఞానం తెలుసుకోవాలి అనే ముఖ్య ఉద్దేశంతోనే త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రబోధా సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షుడు రావుల తిరుపతి చారి, ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షుడు సదానిరంజన్ సిద్ధాంతి, సభ్యులు శ్రీరామోజు సతీష్ చారి, బాణాల రవీందర్ రెడ్డి, పాల్గొన్నారు

# ప్రెస్ క్లబ్ భవనం లో దొంగతనం

జనసముద్రంన్యూస్:డిసెంబర్ 26:




పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయ సమీపంలోని ప్రెస్ క్లబ్ భవన్ లో గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారు. ప్రెస్ క్లబ్ భవన్ తలుపును ధ్వంసం చేసి లోపలికి ప్రవేశించారు. ప్రెస్ క్లబ్ లో ఉన్నటువంటి ల్యాప్ ట్యాప్ ను దొంగిలించినట్లు సమాచారం. తహసీల్దార్ కార్యాలయ సమీపంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో రాత్రి వేళల్లో కొందరు వ్యక్తులు మద్యం సేవిస్తూ మందు బాబులకు అడ్డాలుగా మార్చుకుంటున్నారు.

ఈ దొంగతనం విషయమై ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బోనగిరి కుమార్, ప్రధాన కార్యదర్శి సందీప్ యాదవ్ లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా, పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి,కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గోపతి సురేష్ పేర్కొన్నారు.

# అభివృద్ధికి నోచుకోని గ్రామాలు, నేటికీ కానరాని అభివృద్ధి,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 26:





కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు గ్రామ పంచాయతీల అభివృద్ధికి కోట్లాది రూపాయలు నిధులు కేటాయిస్తున్న నేటికీ గ్రామాల్లో ఇంకా అనేక సమస్యలు దర్శనమిస్తున్నాయి, ముఖ్యంగా భీమారం మండలంలో అనేక గ్రామాలు అభివృద్ధిలో చాలా వెనుకబడి ఉన్నాయి, భీమారం మండలం పూర్తిగా గ్రామీణ మండలం, ప్రజలు వ్యవసాయం, కూలి, చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు, అయితే ప్రజల్లో చైతన్యం లేక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న నిధులను సరైన విధానంలో ఖర్చుపెట్టకపోవడంతో ప్రజలు ఇంకా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, కొత్తగా పదవి బాధ్యతలు స్వీకరించిన సర్పంచులు ప్రణాళిక ప్రకారం అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను చేయాలని ప్రజలు కోరుచున్నారు

# నాలుగు గంటలకే చలితో వణుకుతున్న జనాలు




**ఉదయం వేకువ జామున మేల్కోవడానికి విద్యార్థుల అనాసక్తి**

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 26 డిసెంబర్

జమ్మికుంటలో ఉష్ణోగ్రతలు రోజురోజుకు పడిపోవడంతో నాలుగు గంటలకే తీవ్రమైన చలితో జనాలు,పసిపిల్లలు, వృద్ధులు వణుకుతున్నారు. ఇళ్ల నుండి బయటకు రావాలంటే తీవ్ర భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇక వృద్ధుల పరిస్థితి వర్ణనాతీతంగా ఉంది. తీవ్రమైన చలి ఒత్తిడితో వృద్ధులు మంచాలకే పరిమితమై ఊపిరి వదిలేసిన సంఘటనలు జమ్మికుంట, ఇల్లందకుంట మండలాలలో చోటు చేసుకున్నాయి. పసి పిల్లలు వేడిమంటలు కాచుకుంటూ ఉండడం విశేషం.

ఉదయం వేకువ జామున నిద్ర నుండి మేల్కోవడానికి, పాఠశాలలకు తయారు కావడానికి విద్యార్థులు సుముఖత వ్యక్తం చేయడం లేదు. తద్వారా తల్లిదండ్రులకు పని భారంగా, తలభారంగా తయారవుతున్నారు.

# రామావతారం దర్శించుకుని స్వామివారి పల్లకి మోస్తున్న బిఆర్ఎస్ గిరిజన నేత మానె రామకృష్ణ.

జన సముద్రం న్యూస్ డిసెంబర్ 26 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.



వైకుంఠ ఏకాదశి దశావతార మహోత్సవాల్లో భాగంగా దివ్య క్షేత్రం భద్రాద్రిలో శుక్రవారం భద్రాద్రి రాముడు అయోధ్య సీతారామునిగా దర్శనం ఇచ్చారు. స్వామివారిని దర్శించుకున్న బిఆర్ఎస్ జిల్లా నేత శ్రీ మానె రామకృష్ణ నగర సేవలో స్వామివారి పల్లకి మోసి తన భక్తిని చాటుకున్నారు. జైశ్రీరామ్ జై జై భద్రాచలం సీతా రామ్ అంటూ స్వామివారిని ప్రార్థించారు.

# ఎస్టి లైజన్ ఆఫీసర్ గా డి. దేవేందర్ సింగ్ ఎన్నిక,




జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 26:

జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఎస్టి లైజన్ ఆఫీసర్ గా డి. దేవేందర్ సింగ్ ను నియమించినట్టు సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం సెంట్రల్ ప్రెసిడెంట్ డి. పంతులా ,తెలిపారు, ఎస్టి లైజన్ ఆఫీసర్ గా నియామకమైన డి. దేవేందర్ సింగ్, ఈ ఈ, మాట్లాడుతూ కార్పొరేట్ జిఎం పర్సనల్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని , నియమాక పత్రాన్ని శుక్రవారం రోజున జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఈడి. సిహెచ్. చిరంజీవి చేతుల మీదుగా అందుకోవడం జరిగిందని, ఎస్టి ఉద్యోగుల సంక్షేమానికి నా వంతుగా కృషి చేస్తానని అన్నారు, ఈ కార్యక్రమంలో సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం సెంట్రల్ ప్రెసిడెంట్ డి. పంతులా, పవర్ ప్లాంట్ ఎస్టి బ్రాంచ్ ప్రెసిడెంట్ బి. తిరుమల్, ఎస్ ఓ టు ఈ డి. కె. వెంకటయ్య, బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కెవి శ్రీనివాస్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఠాకూర్ మోహన్ సింగ్ పాల్గొన్నారు

# యాత్ర దానం మహాదానం

జనసముద్రం న్యూస్ సికింద్రాబాద్ డిసెంబర్ 26



సికింద్రాబాద్ రాణిగంజ్ డిపో ఉద్యోగులకు తెలియజేయునది ఏమనగా యాత్ర దానం మహాదానం ఈనెల 28వ తేదీన శబరిమల యాత్ర రాణిగంజ్ డిపో నుండి బస్సు వెళుతున్నది దీనికి డిపో కండక్టర్ లక్ష్మి స్టాఫ్ నెంబర్ 237164 ఈ యాత్రకి దాతగా నిలిచారు వారికి సికింద్రాబాద్ డివిజనల్ మేనేజర్ చేతుల మీదగా రాణిగంజ్ డిపో డి.ఎం మరియు సీ.ఐ ప్రోద్బలంతో సన్మానించడం జరిగినది వారికి రాణిగంజ్ డిపో తరఫున ప్రత్యేక ధన్యవాదాలు ఇలాంటి యాత్రలు ఎన్నో జయప్రదం చేయాలని ఆ భగవంతుడు లక్ష్మీ పై ఎల్లవేళలా కృపా కటాక్షంతో ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాము యాత్ర దానం మహాదానం యాత్ర దానం చేయండి మరొకరితో చేయించండి అంటూ రాణిగంజ్ డిపో వారు తెలిపారు

# రామావతారం దర్శించుకుని స్వామివారి పల్లకి మోస్తున్న బిఆర్ఎస్ గిరిజన నేత మానె రామకృష్ణ.

జన సముద్రం న్యూస్ డిసెంబర్ 26 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.



వైకుంఠ ఏకాదశి దశావతార మహోత్సవాల్లో భాగంగా దివ్య క్షేత్రం భద్రాద్రిలో శుక్రవారం భద్రాద్రి రాముడు అయోధ్య సీతారామునిగా దర్శనం ఇచ్చారు. స్వామివారిని దర్శించుకున్న బిఆర్ఎస్ జిల్లా నేత శ్రీ మానె రామకృష్ణ నగర సేవలో స్వామివారి పల్లకి మోసి తన భక్తిని చాటుకున్నారు. జైశ్రీరామ్ జై జై భద్రాచలం సీతా రామ్ అంటూ స్వామివారిని ప్రార్థించారు.



# కొత్త ఏడాదిలో ప్రేమ ముచ్చట్లు

వైవిధ్యమైన కథలతో ప్రేక్షకుల్ని అలరిస్తుంటుంది అందాల తార అలియా భట్. ప్రస్తుతం ఆమె ఖాతాలో 'లవ్ అండ్ వార్' సినిమా ఉన్న సంగతి తెలిసిందే. ఆమె, రణ్‌బీర్ కపూర్ జంటగా నటిస్తున్న చిత్రమిది. ప్రముఖ దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వం వహిస్తున్నారు. విక్కీ కౌశల్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోన్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్‌లుక్‌ను జనవరిలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. "కొత్త సంవత్సరం సందర్భంగా ప్రేక్షకులకు అలియా ప్రేమ ప్రపంచాన్ని పరిచయం చేయాలనే ఆలోచనలో ఉంది చిత్రబృందం. త్వరలో చివరి షెడ్యూల్ చిత్రీకరణ ప్రారంభం కానుంద"ని చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి. రొమాంటిక్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమా వచ్చే ఏడాది థియేటర్లలోకి రానుంది.

# దక్షిణాదిలో నటించడం ఓ వరంలా భావిస్తా

ప్రేక్షకుల దృష్టిలో ఉండటం వృత్తిలో ఒక భాగం.. అది ఆ ఉద్యోగ స్వభావమని అంటోంది అందాల తార మృణాల్ ఠాకూర్. పాత్రల ఎంపికలో ప్రత్యేకత.. సహజమైన నటనతో అభిమానుల్ని మెప్పించే కథానాయికీమె. ఇటీవలే అజయ్ దేవగణ్‌తో కలిసి 'సన్ ఆఫ్ సర్దార్ 2' చిత్రంతో ప్రేక్షకుల్ని పలకరించింది. ప్రస్తుతం భాషతో సంబంధం లేకుండా వరుస ప్రాజెక్టులతో బిజీగా గడుపుతోన్న మృణాల్.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొని తన సినీప్రయాణం గురించి కొన్ని ఆసక్తికర సంగతుల్ని పంచుకుంది.


**కేవలం భాషా వ్యత్యాసమే**

"ఈ మధ్య నేను దేని గురించి పెద్దగా ఆలోచించడం లేదు. నా వృత్తే నా లోకం. పనిపై మాత్రమే దృష్టి పెడుతున్నా. సినిమాలకు ఒకే చెప్తున్నా.. డబ్బింగ్ పూర్తి చేస్తున్నా. ఇదే నా ప్రపంచం. మరికొద్ది రోజుల్లో కొత్త ఏడాదికి స్వాగతం చెప్పబోతున్నాం. 2025 నాకు ప్రయోగాత్మక సంవత్సరం. యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలోని 'డెకాయిట్', రొమాంటిక్ జానర్‌లో రూపొందిన 'హై జవానీ తో ఇష్క్ హోనా' లాంటి పలు వైవిధ్యమైన జానర్లను ప్రయత్నించాను. సినిమా సెట్స్‌లో ఉండడం నాకు బాధ్యతలా అనిపిస్తుంది. నువ్వు ఏ దశలో ఉన్నావని మీరు అడిగితే.. ఇప్పుడిప్పుడే ఒకొక్క అడుగు వేస్తూ ముందుకు వెళున్నానని చెప్తా".

"కొన్నేళ్లుగా దక్షిణాదిలో, బాలీవుడ్‌లో మంచి అవకాశాలను అందుకుంటున్నా. ఈ రెండు ప్రపంచాల మధ్య ఉత్తమమైన వాటిని ఆస్వాదిస్తాను.. తప్పా సరిహద్దుల గురించి పట్టించుకో. కేవలం ఇదొక భాషా వ్యత్యాసం మాత్రమే. చిత్రీకరణ కొంచెం భిన్నంగా ఉంది. రెండు పరిశ్రమల్లో షూటింగ్ చేయగలగడం.. ఎక్కువ మంది ప్రేక్షకులకు మంచి చిత్రాల్ని అందించడం నాకు సంతోషంగా ఉంది. తెలుగు ప్రేక్షకులు నాపై చూపించే ప్రేమాభిమానాలకు నేను ఎప్పుడూ రుణపడి ఉంటాను. అయితే దక్షిణాది చిత్రాల్లో నటించడమనేది నా ప్రణాళికలో లేదు. కనీసం ఎప్పుడూ అనుకోని విషయం ఇది. కానీ ఈ అవకాశాన్ని ఒక వరంలా భావిస్తాను".

**ఇతరుల కోసం పోస్ట్ చేయను**


"సాధారణంగా నటీనటులందరూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు, ఫొటోలు పెట్టడానికి ప్రత్యేక టీమ్‌ను పెట్టుకుంటారు. నేను అలా కాదు. అలాగే ఎప్పుడు కూడా నా ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను పోస్టులతో ప్రజాదరణ పొందడానికి, లైక్‌లు, ఫాలోయింగ్ పెంచుకోవడానికి ఒక సాధనంగా పరిగణించలేదు. ఇతరుల కోసం పోస్ట్ చేయను. నా కోసం నేను పోస్ట్ చేస్తాను. ప్రేక్షకులకు దగ్గరగా ఉండే మార్గాల్లో ఇదీ ఒకటి. ఇది నాకు ఒక జ్ఞాపకాల మ్యూజియం లాంటిది. నా ప్రొఫైల్‌ను చూసే అభిమానులు నన్ను నిజమైన వ్యక్తిగా చూడాలని కోరుకుంటున్నా. ఇతరులు ఏమనుకుంటున్నారో పట్టించుకోకుండా.. మన పనిని కొనసాగించాలనే సూత్రాన్ని అనుసరిస్తాను".



# నిరాశపర్చిన మోహన్ లాల్ వృషభ

భాషల హద్దులు దాటి ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్న అరుదైన నటుల్లో మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ ఒకరు. సహజమైన నటన, సింపుల్ బాడీ లాంగ్వేజ్, పాత్రలో పూర్తిగా లీనమయ్యే తీరు ఆయనకు ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చిపెట్టాయి. మలయాళంతో పాటు తెలుగు, తమిళం, హిందీ భాషల్లోనూ మోహన్‌లాల్‌కు విశేషమైన అభిమాన వర్గం ఉంది. ఆయన సినిమా అంటే తప్పకుండా కంటెంట్ ఉంటుందనే నమ్మకం ప్రేక్షకుల్లో బలంగా ఉండటంతో, ఆయన నుంచి వచ్చే ప్రతి చిత్రం పాన్ ఇండియా స్థాయిలో ఆసక్తిని రేకెత్తిస్తుంది. ఈ నేపథ్యంలో క్రిస్మస్ కానుకగా విడుదలైన మోహన్‌లాల్ తాజా చిత్రం 'వృషభ' పై కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. సినిమా విడుదలకు ముందు విడుదలైన టీజర్, ట్రైలర్‌లకు మంచి స్పందన లభించడంతో పాటు, మోహన్‌లాల్‌ను పవర్‌ఫుల్ పాత్రలో చూపిస్తున్నారన్న ప్రచారం సినిమాపై హైప్‌ను పెంచింది. నందకిషోర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో రాగిణి ద్వివేది కీలక పాత్రలో నటించగా, సమర్జిత్ లంకేష్, నయన్ సారిక మరో జంటగా కనిపించారు. అజయ్, వినయ్ వర్మ, భద్రం తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటించారు. డిసెంబర్ 25న మలయాళం, తెలుగులో ఒకేసారి ఈ సినిమాను విడుదల చేశారు.అయితే థియేటర్లలో అడుగుపెట్టిన తర్వాత 'వృషభ' పరిస్థితి పూర్తిగా భిన్నంగా మారింది. ప్రేక్షకుల నుంచి ఆశించిన స్థాయి స్పందన రాకపోవడంతో పాటు, తొలి రోజు వసూళ్లు ట్రేడ్ వర్గాలను షాక్‌కు గురి చేశాయి. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, 'వృషభ' మొదటి రోజు నెట్ కలెక్షన్లు కేవలం రూ.70 లక్షలకే పరిమితమయ్యాయి. ఇది మోహన్‌లాల్ కెరీర్‌లోనే అత్యల్ప ఓపెనింగ్స్‌లో ఒకటిగా నిలవడం గమనార్హం. మొదటి రోజు నుంచే సినిమాపై నెగటివ్ టాక్ రావడం వసూళ్లపై తీవ్ర ప్రభావం చూపింది. కథ, కథనంలో బలహీనతలు ఉన్నాయన్న అభిప్రాయం ప్రేక్షకుల నుంచి వ్యక్తమవుతుండటంతో, వీకెండ్‌లో సినిమా పుంజుకుంటుందా అనే సందేహాలు ట్రేడ్ వర్గాల్లో వినిపిస్తున్నాయి. స్టార్ పవర్ మాత్రమే సరిపోదని, కంటెంట్ బలంగా లేకపోతే ప్రేక్షకులు ఆదరించరన్న వాస్తవాన్ని 'వృషభ' మరోసారి రుజువు చేసిందని చెప్పవచ్చు.




# కలెక్షన్లలోనూ ఛాంపియన్


యంగ్ హీరో రోషన్ నటించిన తాజా చిత్రం 'ఛాంపియన్' థియేటర్లలో సూపర్ జోష్‌తో దూసుకెళ్తోంది. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా 25న ప్రేక్షకుల ముందుకు రాగా, ఫస్ట్ షో నుంచే పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. దీంతో బాక్సాఫీస్ వద్ద 'ఛాంపియన్' కలెక్షన్స్ భారీగా నమోదు అవుతున్నాయి. ముఖ్యంగా రోషన్ కెరీర్‌లోనే ఈ సినిమాకు బెస్ట్ ఓపెనింగ్స్ రావడం విశేషంగా మారింది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, కేవలం నైజాం ఏరియాలోనే రూ. 2 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసింది. ఇక వరల్డ్ వైడ్ ఫస్ట్ డే కలెక్షన్స్ దాదాపు రూ. 4.5 కోట్ల గ్రాస్ వరకు చేరి అందరిని ఆశ్చర్యపరిచింది. రోషన్ గత చిత్రాలతో పోలిస్తే ఇదే అతడి కెరీర్‌లో అత్యధిక ఓపెనింగ్ రికార్డ్‌గా నిలిచింది. ఈ సినిమాకు స్వప్న సినిమాస్ వంటి పెద్ద బ్యానర్ సపోర్ట్, దర్శకుడు ప్రదీప్ అద్వైతం అందించిన పవర్‌ఫుల్ టేకింగ్ ప్రధాన బలాలుగా నిలిచాయి. అలాగే మలయాళ బ్యూటీ అనస్వరా రాజన్ నటనకు ప్రేక్షకుల నుంచి మంచి ప్రశంసలు లభిస్తున్నాయి. కథ, యాక్షన్ సీక్వెన్సులు, ఎమోషనల్ ఎలిమెంట్స్ సమతుల్యంగా ఉండటంతో సినిమా చూసినవాళ్లు బాగుందని చెప్పడం వల్ల వర్డ్ ఆఫ్ మౌత్ బలంగా స్ప్రెడ్ అవుతోంది. సోషల్ మీడియాలో కూడా 'ఛాంపియన్'కు పాజిటివ్ బజ్ కొనసాగుతోంది. రివ్యూలు అనుకూలంగా రావడంతో టికెట్ బుకింగ్స్ వేగంగా పెరుగుతున్నాయి. ఈ ప్రభావంతో వీకెండ్ కలెక్షన్స్ మరింత పెరిగే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. సంగీత దర్శకుడు మిక్కీ జె మేయర్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాకి మరింత ఎనర్జీని అందించగా, మురళీ శర్మ, సంతోష్ ప్రతాప్ వంటి నటుల పర్ఫార్మెన్స్‌లు కథకు అదనపు బలం చేకూర్చాయి. మొత్తం మీద 'ఛాంపియన్' సినిమా రోషన్ కెరీర్‌లో ఒక కీలక మైలురాయిగా నిలుస్తూ, బాక్సాఫీస్ వద్ద జెట్ స్పీడ్‌లా దూసుకెళుతుంది.




# దండోరాను ఆదరించండి ప్రేక్షకులకు నటుడు శివాజీ వినతి

'దండోరా'ను ఆదరించిన ప్రేక్షకులకు చిత్రబృందం ధన్యవాదాలు తెలిపింది. థియేటర్‌లో ఆడియన్స్ స్పందన చూస్తుంటే గూస్‌బంప్స్ వచ్చాయని దర్శకుడు మురళీకాంత్ అన్నారు. పల్లె కథగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'దండోరా' పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. తాజాగా చిత్రబృందం సక్సెస్‌మీట్ నిర్వహించింది. ఈ సందర్భంగా నటుడు శివాజీ మాట్లాడుతూ.. 'కొన్ని తరాలకు ఒకసారి ఇలాంటి సినిమా వస్తుంది. రెండురోజుల ముందు ప్రీమియర్స్ పడినట్లైతే కలెక్షన్లు వేరేలా ఉండేవి. సెన్సార్ వల్ల విడుదల ఆలస్యమైంది. 'దండోరా' గురించి 2026 మొత్తం కూడా మాట్లాడుకుంటారు. విదేశాల్లో కూడా మంచి ఆదరణ లభిస్తోంది. ఈ సినిమా షూటింగ్ జరుగుతున్నన్ని రోజులు నేను నిద్రపోయింది కేవలం రెండు గంటలే. ఎందుకంటే ముఖం ఉబ్బుగా ఉండాలని నిద్ర మానుకున్నాను. సినిమా మొత్తం నిద్రముఖంలానే ఉంటుంది. నా పాత్రకు నేను అలా కనిపించకపోతే డైరెక్టర్ దెబ్బతింటాడు. నిద్రమానుకోమని డైరెక్టర్ నాకు చెప్పలేదు.. కానీ, నేనే అలా చేశా. సినిమా కోసం ప్రతి ఆర్టిస్టూ ప్రాణం పెడతారు. అలా చేసిన సినిమానే 'దండోరా'. దయచేసి నా వ్యక్తిగత విషయాల వైపు వెళ్లకండి. నేను వాటి గురించి విడిగా చూసుకుంటాను. వాటివైపు వెళ్లకుండా ఈ సినిమాను ప్రమోట్ చేయండి. లేదంటే ఆ నింద నేను మోయాల్సి వస్తుంది. ఈ సినిమా గురించి మాత్రమే మాట్లాడండి. కావాలంటే నేను థియేటర్‌కు వస్తాను. ఏం మాట్లాడాలన్నా నేను థియేటర్‌లో మాట్లాడతాను. మంచి సినిమాను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రతి ఆర్టిస్టుకు ఉంటుంది' అని అన్నారు. నేను మూడేళ్లుగా 'దండోరా' కోసం కష్టపడ్డాను. ఆ శ్రమకు తగిన ఫలితం స్క్రీన్‌పై కనిపించింది. డిసెంబర్ 25న చాలా సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. కథపై మాకున్న నమ్మకంతోనే పోటీకి భయపడకుండా విడుదల చేశాం. ఇది మూడున్నరేళ్ల కష్టం. ఈవెంట్‌లలో రెండుమూడు మాటలు దొర్లితే వాటి ఆధారంగా సినిమాను జడ్జ్ చేయకండి' అని దర్శకుడు మురళీకాంత్ కోరారు. థియేటర్‌కు వచ్చి సినిమా చూసి అభిప్రాయాన్ని తెలపాలన్నారు.

# ధురంధర్ కలెక్షన్ల దూకుడు వెయ్యికోట్ల క్లబ్‌లో చేరిన మూవీ




బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ నటించిన 'ధురంధర్' బాక్సాఫీస్ వద్ద చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. తాజాగా ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 1000 కోట్ల క్లబ్‌లో చేరి భారతీయ సినిమా రికార్డులను తిరగరాసింది. విడుదలైన కేవలం 21 రోజుల్లోనే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 1006.7 కోట్ల వసూళ్లను సాధించినట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఇప్పటివరకు ఇండియాలో రూ. 789.18 కోట్ల గ్రాస్ (రూ. 633.5 కోట్ల నెట్) వసూళ్లు రాబట్టిన ఈ చిత్రం ఓవర్సీస్ మార్కెట్‌లో రూ. 217.5 కోట్ల మార్కును దాటి దూసుకుపోతోంది. దీంతో అత్యధిక వసూళ్లు సాధించిన మొదటి 10 భారతీయ చిత్రాల జాబితాలో 'ధురంధర్' 9వ స్థానంలో నిలిచింది. అలాగే రణబీర్ కపూర్ 'యానిమల్' రికార్డులను ఈ చిత్రం అధిగమించింది.'ఉరి' వంటి సెన్సేషనల్ హిట్ ఇచ్చిన ఆదిత్య ధర్ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. రణ్‌వీర్ సింగ్‌తో పాటు సంజయ్ దత్, అక్షయ్ ఖన్నా, మాధవన్ వంటి దిగ్గజ నటులు ఈ చిత్రంలో కీలక పాత్రల్లో నటించారు. 1999 కాందహార్ విమానం హైజాక్, 2001 పార్లమెంట్ దాడి వంటి యదార్థ సంఘటనల ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కింది. మరోవైపు ఈ సినిమా సీక్వెల్ వచ్చే ఏడాది మార్చి 19న ఈద్ కానుకగా విడుదల కాబోతుంది. మొదటి భాగం కేవలం హిందీలోనే సంచలనం సృష్టించగా, రెండో భాగాన్ని తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో భారీగా విడుదల చేయనున్నారు.

# తెలుగు రాజకీయాలని శాసించిన శక్తి రంగా.



**రాజుపాలెం)( : జనసముద్రం):**
తెలుగు రాజకీయాలని శాసించిన శక్తి స్వర్గీయ వంగవీటి మోహన రంగా అని టీడీపీ సీనియర్ నేత,మండల కాపు సంఘ అధ్యక్షుడు పులిబండ్ల సాంబశివరావు అన్నారు.
శుక్రవారం స్వర్గీయ వంగవీటి మోహన రంగా గారి వర్ధంతి **సందర్భంగా** రాజుపాలెం మండలం కేంద్రంలోని స్వర్గీయ చౌక్కా పుల్లారావు,నారపుశెట్టి వెంకటేశ్వర్లు గార్ల సర్కిల్ లో కూటమి నేతలు , గ్రామ పెద్దలు సమక్షంలో వంగవీటి మోహన రంగా గారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.
ఈ **సందర్భంగా** పులిబండ్ల సాంబశివరావు లు మాట్లాడుతూ ఓ సామాన్య వ్యక్తి,శక్తి లా మారి తెలుగు రాజకీయాలకి కేరాఫ్ అడ్రస్ గా మారేరన్నారు.కాపుల హక్కుల పోరాటాలతో పాటు,అణగారిన వర్గాలకు అండగా నిలిచి జనం మెచ్చిన నేతగా చరిత్ర సృష్టించారనీ కీర్తించారు. అప్పుడైనా,ఇప్పుడైనా,ఎప్పుడైనా వంగవీటి మోహన రంగా వెలిగించిన చైతన్య స్పూర్తితో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,జన సేన అధినేత , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చూపిన బాటలో నడుస్తూ స్వచ్ఛమైన రాజకీయాలతో ముందుకు సాగుతామని సాంబశివరావు స్పష్టం చేశారు.అనంతరం అల్పాహారం అందించారు . కార్యక్రమంలో సఖినాల వలరాజు,చౌక్కా శ్రీనివాసరావు,జెట్టి కోటేశ్వరరావు, చౌక్కా రాంబాబు, రాజుపాలెం జన సేన పార్టీ అధ్యక్షుడు నారపుశెట్టి కోటేశ్వరరావు, తోట సుభాష్,దూడుకు నాగేశ్వరరావు,లేబాకుల బ్రహ్మయ్య, పొత్తూరి రామకృష్ణ ,బొమ్మిశెట్టి సీతా,జాన్సన్,చౌక్కా వెంకటప్పయ్య, కేదారి నాగేశ్వరరావు, గాసి శ్రీనివాసరావు,కొజ్జా వెంకటేశ్వర్లు,గుడిమెట్ల సాంబయ్య,గుమ్మా పుల్లయ్య,వాసా నాగేశ్వరరావు, జలపాటి సోమయ్య,దూడుకు శ్రీనివాసరావు,గంగాధరీ పరమేశ్వరరావు,పెండ్యాల నాగేశ్వరరావు,దండే భాగ్యలరావు, గుబిలీ శ్రీను ,దండే రాజశేఖర్, కూటమి నేతలు,కాపు సంఘ నాయకులు, వంగవీటి మోహన రంగా అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజల హృదయాల్లో వంగవీటి రంగాకు చెక్కుచెదరని స్థానం:, నక్కా గాంధీ గంధం రామారావు ఆధ్వర్యంలో ఘనంగా రంగా 37వ వర్ధంతి



**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 26: జనసముద్రం ప్రతినిధి సురేష్**
ప్రజల హృదయాల్లో స్వర్గీయ వంగవీటి మోహనరంగారావుకు చెక్కుచెదరని స్థానం ఉందని నక్కా గాంధీ ఘనంగా నివాళు లర్పించారు. శుక్రవారం బాపులపాడు గ్రామ పంచాయతీ పరిధి గుడివాడ రోడ్డు ఇందిరా నగర్ వంగవీటి మోహన్ రంగా గారి విగ్రహన్ని కి పూల దండలు వేసి నివాళ్ళు అర్పించారు, అనంతరం నక్కా గాంధీ మాట్లాతూ వంగవీటి మోహన్ రంగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బడుగు బలహీన వర్గాల హాక్కులకు పోరాడిన వ్యక్తి వంగవీటి మోహన్ రంగా అని కొనియాడారు. అనంతపురం స్వీట్స్ పంచారు ఈ కార్యక్రమం లో ఎంపీపీ యర్ర గొర్ల నగేష్, పెదపాడు మండల వైస్సాసీపీ అధ్యక్షులు అప్పన్న ప్రసాద్,బాపులపాడు గ్రామ అధ్యక్షులు కొమరవల్లి కిరణ్, కాపు కళ్యాణ్ మండపం అధ్యక్షులు మారుబోయిన కోటేశ్వరరావు, జడ్పీటీసీ గంగా భవాని, కోడెబోయిన బాబీ, వడ్డి రాము జనసేన నాయకులు గరికిపాటి చంటి, కాకులపాడు ఎంపీటీసీ కోటేశ్వరరావు,నూకల బాలాజీ, వడ్డీ గిరి మద్దాల కిన్ను, చెన్నూబోయిన నాని నాయకులు మరియు రంగా అభిమానులు పాల్గొన్నారు.

# ముక్కోటికి ముస్తాబైన కోదండ రాముడు





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, డిసెంబర్ 26:**
రెండో అయోధ్యగా విరాజిల్లుతున్న ఒంటిమిట్ట కోదండ రామాలయంలో ఈనెల 30 తేదీన ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టిటిడి అధికారులు ముమ్మర ఏర్పాటు చేశారు. ప్రత్యేక క్యూలైన్లు, బారికేడ్లు, చలువ పందిళ్లు, రంగవల్లులు, పుష్పాలతో, శోభాయ మానంగా ఆలయాన్ని తీర్చిదిద్దారు.
వేకువ జామున 1.35 గంటల మంచి ఉత్తరద్వారా మార్గం నుంచి దర్శనాలకు అనుమతించనున్నారు.
ఒంటిమిట్ట కోదండ రామాలయంలో ఉదయం గరుడ వాహనంపై శ్రీరామచంద్రమూర్తి ఆశీనులై భక్తులకు దర్శనం ఇవ్వమన్నారు.
అనంతరం 8.30 గంటల నుంచి పురవీధుల్లో వైభవంగా బ్రహ్మోత్సవం నిర్వహించనున్నారు. సాయంత్రం 4.30 గంటల నుంచి ఆరు గంటల వరకు అధ్యయనోత్సవాలు ఏర్పాటు చేశారు. ముక్కోటి ఏకాదశి పర్వదినాన కోదండ రాముని ఉత్తర దారం ద్వారా దర్శించుకుని భక్తులు స్వామివారి కృపకు పాత్రులు కావాలని అధికారుల విజ్ఞప్తి చేశారు

# అసాంఘిక కార్యకలాపాలను ఉక్కు పాదంతో అణిచివేస్తాం.

**-శాంతి భద్రతలకు పెద్దపీట వేస్తాం.**
**-కరా?టక అక్రమ మద్యం నివారణకు చర్యలు.**
**-కుందుర్పికి నూతన ఎస్సై బాధ్యతలు స్వీకరణ.**



**కుందుర్పి, డిసెంబర్ 26 జనసముద్రం న్యూస్ :**
మండలంలో అసాంఘిక కార్యకలపాలైన జూదాలు మట్కా పేకాట ,బొమ్మ బొరుస్సు, క్రికెట్ బెట్టింగ్, కర్ణాటక మద్యం, నాటు సారా, ఇసుక అక్రమ రవాణా, తదితర అసాంఘిక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే వాటి పట్ల ఉక్కు పాదం మోపెలా అడ్డుకట్ట వేస్తామని నూతన ఎస్ఐ జి మహేష్ హెచ్చరించారు.
మండల కేంద్రమైన కుంధుర్పి పోలీస్ స్టేషన్కు గురువారం జిల్లా ఎస్పీ ఉత్తర్వులు మేరకు అధికారికంగా నూతన ఎస్సైగా జి, మహేష్ బాధ్యతలు స్వీకరించారు. గత రెండు నెలలుగా ఇక్కడ పనిచేస్తున్న ట్రైనీ ఎస్సై , చిన్న రాయుడును గుమ్మగట్ట మండలమునకు బదిలీ అయ్యారు. .అనంతరం బెళగుప్ప మండల పోలీస్ స్టేషన్లో పనిచేసిన జి, మహేష్ ను జిల్లా ఎస్పీ పి, జగదీష్ ఉత్తర్వులు మేరకు కుందుర్పి మండలానికి అధికారికంగా బదలీ అయ్యారుని తెలిపారు. కుందుర్పిలో పనిచేసిన యస్,ఐ,జివి, నగేష్ ను కళ్యాణదుర్గం పట్టణానికి బదలీ అయ్యారు. నూతన ఎస్ఐ, మహేష్ ఈ **సందర్భంగా** మాట్లాడుతూ. మండలంలో అసాంఘిక కార్యకలాపాలును ,కర్ణాటక మద్యం, పేకాట , మట్కా బొమ్మ బొరుసు జుదాలును, సమస్యాత్మకగ్రామాలపై ప్రత్యేక దృష్టి సరిస్తామని ,,శాంతి భద్రతలకు తొలి ప్రధాన్యత ఇస్తామని, విఘాతం కలగకుండా చర్యలు తీసుకుంటామని, చట్ట వ్యతిరేక పై దృష్టి సారిస్తామని తెలిపారు. నిష్పక్షపాతంగా గ్రామాల శాంతి భద్రతలను కాపాడుతానని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సురేష్ రెడ్డి నాలుగవ వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు

# సబ్బెళ్ళ సురేష్ రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ధాత్రి సేవలు అభినందనీయం : డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి

**జనసముద్రంన్యూస్:అనపర్తి,కర్రిదుర్గారెడ్డి, డిసెంబర్:26**
స్వర్గీయ సబ్బెళ్ళ సురేష్ రెడ్డి నాలుగవ వర్ధంతిని రామవరం గ్రామంలో ధాత్రి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.
ఈ **సందర్భంగా**సురేష్ రెడ్డి చిత్రపటానికి అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, విశాఖపట్నం గౌతమి సంస్థల అధినేత సత్తి రామక ృషా?రెడ్డి తదితర ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం సబ్బెళ్ళ సురేష్ రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్,ధాత్రి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఎంపిక చేసిన పాఠశాలలలో పదవ తరగతి విద్యార్థులకు అందించే ఉచిత స్టడీ మెటీరియల్ బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని డాక్టర్ సత్తిసూర్యనారాయణరెడ్డి,సత్తిరామకృష్ణారెడ్డి గార్లు ప్రారంభించారు.
ఈ **సందర్భంగా** డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ సురేష్ రెడ్డి భౌతికంగా లేనప్పటికీ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లే విధంగా కుటుంబ సభ్యులు, మిత్రులు నిర్వహిస్తున్న ధాత్రి



ట్రస్ట్ సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు ఉపయోగపడే స్టడీ మెటీరియల్ పంపిణీ పేద విద్యార్థులకు ఎంతో మేలు చేస్తుందని తెలిపారు.
ఇలాంటి సేవా కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలన్నారు.ధాత్రి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు సబ్బెళ్ళ కృషార్డెడ్డి మాట్లాడుతూ, తమ కుమారుడి మృతి అనంతరం తమ కుటుంబానికిఅండగానిలిచిన అప్పటి శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్, రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా సూచనల మేరకు ధాత్రి చారిటబుల్ ట్రస్ట్ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.
గత మూడు సంవత్సరాల కాలంలో సుమారు రూ.8 లక్షలకు పైగా వ్యయంతో వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టడంతో పాటు రెండు రక్తదాన శిబిరాలు నిర్వహించినట్లు తెలిపారు.
భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. ముఖ్యంగా డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి శ్రీమతి ఆదిలక్ష్మి దంపతులు, మిత్రుల సహకారం మరువలేనిదన్నారు.
ఈ కార్యక్రమంలో పొలమూరు గ్రామ ఉప సర్పంచ్ సత్తి సూరారెడ్డి, ధాత్రి చారిటబుల్ ట్రస్ట్ ఉపాధ్యక్షులు పులగం శివారెడ్డి, కార్యదర్శి చింతా ప్రభాకర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ మల్లిడి శివకుమార్ రెడ్డి, ట్రెజరర్ నల్లమిల్లి శివ సాయినాథ్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ధర్మం మతం కాదు జీవన విధానం

**- కష్టాలను ఎదుర్కొనే ఆత్మస్థైర్యమే నిజమైన ఆధ్యాత్మికత**
**- సనాతన ధర్మ విలువలను గ్రహించాలి : హిందూ సమ్మేళనంలో నల్లమిల్లి**

**జనసముద్రంన్యూస్:అనపర్తి,కర్రిదుర్గారెడ్డి, డిసెంబర్:26**
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం పొలమూరులోనిశ్రీదత్త నాగసాయి ఆనందాశ్రమంలో ఆర్ఎస్ఎస్100వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన హిందూ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా జరిగింది.
ఈ కార్యక్రమంలో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
భారత్‌మాత చిత్రపటానికి పుష్పార్చన చేసి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ **సందర్భంగా** ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ హిందూ ధర్మం అనేది మతం కాదని, అది భారతీయ జీవన విధానమని పేర్కొన్నారు. ఆధ్యాత్మికత అంటే పూజలు, యజ్ఞాలు, హోమాలు మాత్రమే కాదని, మనిషి జీవన శైలిని మార్చే మార్గమని తెలిపారు. భగవంతుడిని కష్టాలు తొలగించమని కాకుండా కష్టాలను ఎదుర్కొనే ఆత్మస్థైర్యాన్ని ఇవ్వమని ప్రార్థించాలన్నారు.
భారతీయ సనాతన సంస్కృతి ప్రపంచవ్యాప్తంగా గౌరవించబడుతుందన్నారు. జపాన్ వంటి దేశాలు సంస్కృతం, వేదాల అధ్యయనానికి ప్రాధాన్యం ఇస్తున్నాయని, కానీ మనమే పాశ్చాత్య సంస్కృతి వైపు మళ్లుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.
రామాయణం, మహాభారతాల పాత్రల ద్వారా మనకు జీవన విలువలు బోధించారని గుర్తుచేశారు.
ఈ **సందర్భంగా** స్వామిని పూర్వజానంద సరస్వతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇష్టంతో పని చేయాలని, నిత్యం భగవన్నామస్మరణతో రోజు ప్రారంభించాలని సూచించారు. మంచి అలవాట్లతోనే మనిషి ఆలోచన విధానం మారుతుందని అన్నారు.
ఆర్ఎస్ఎస్ ఆంధ్ర ప్రాంత కార్యకరిణి సభ్యులు ఓలేటిసత్యనారాయణ మాట్లాడుతూ హిందువులంతా



కుల బేధాలను విడిచి ఐక్యంగా ఉండాలని, దేశ ఔన్నత్యానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, అనపర్తి నియోజకవర్గం, మండల, పొలమూరు గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్న సమారాధనలో భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు.

## దళిత బంధు పథకం పై మౌనమేలా...?

# రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే దళితులకు సంక్షేమ పథకాలను అందజేయాలి







**జనసముద్రంన్యూస్ ప్రతినిధి: 26 డిసెంబర్ జమ్మికుంట (టౌన్)**
తెలంగాణరాష్ట్రంలోనికరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ ప్రాంతంలోని జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాల గ్రామంలో దళితులకు వారి సంక్షేమం నిమిత్తం గత బిఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టిన విషయం విధితమే.
గత బి ఆర్ ఎస్ ప్రభుత్వానికి ఓటర్లు తమ ఓటు హక్కుతో బుద్ధి చెప్పడంతో కాంగ్రెస్ పార్టీ అధినేత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నెలకొనడంతో ప్రజలలో ఆనందోత్సవాలు మిన్నంటాయి.
మధ్యలో ఆగిన దళిత బంధు పథకం పూర్తిస్థాయిలో, క్షేత్రస్థాయిలో దళిత కుటుంబాలకు అందజేయాలని గ్రామాలలోని దళిత కుటుంబంలో ఆవేదనలు, రోదనలు మిన్నంటాయి.
ఈటెల రాజేందర్ రాజీనామా తో హుజురాబాద్ బై ఎన్నికలలో గెలుపొందేందుకు దళిత బంధు పథకం ప్రవేశ పెట్టన విషయములో సగం వరకే సంక్షేమ పథకం అందించారు.
మిగతా దళిత కుటుంబాలు వారి ఆశలు అడియాసలు అయ్యాయి.
తదనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ దళిత బంధు పథకం, సంక్షేమ పథకాలు కొనసాగుతాయని ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే హామీ ఇచ్చారు. దళిత కుటుంబాల ఆవేదనను అర్థం చేసుకోవడానికి ప్రయత్నించి వారి ఆశలను అడియాసలు చేయకుండా దళిత బంధు పథకాన్ని పూర్తిస్థాయిలో అందించాలని హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలు, దళిత కుటుంబాలు, సామాజిక కార్యకర్తలు, దళిత మహిళా సంఘాలు, యువజన సంఘం నాయకులు కోరుతున్నారు.

RNI:APTEL/2021/16151
జనసముద్రం న్యూస్
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
जनासमुद्रम न्यूस Janasamudram News ಜನ ಸಮುದ್ರಂ ನ್ಯೂಸ್
విలేఖరులు కావలెను
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
www.janasamudram.com
www.epaper.janasamudram.com
సంప్రదించండి..9494184136

## నేడు మాచర్ల మండలంలో పర్యటించనున్న జూలకంటి బ్రహ్మానందరెడ్డి..!



**జనసముద్రంన్యూస్, మాచర్ల , డిసెంబర్ 26:**
పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా నేడు అనగా శనివారం మాచర్ల మండల పరిధిలోని నాగులవరం, కొప్పునూరు గ్రామాల్లో పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా నూతనంగా నిర్మించిన మూడు మిని గోకులాల షెడ్లను ఆయన ప్రారంభిస్తారు. అలానే మండల పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై స్థానిక నేతలతో సమీక్షిస్తారు.
కావున మండల పరిధిలోని కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శుక్రవారం శాసన సభ్యుల వారి కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది.

## నేడు ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ ఆఫీస్ కి జగన్ మోహన్ రాజు రాక

**ఒంటిమిట్ట ,జనసముద్రం న్యూస్,డిసెంబర్ 26:**
ఈనెల 27వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకి రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ జగన్మోహన్ రాజు ఒంటిమిట్ట బస్టాండ్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి రానున్నట్లు ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మలకుంట్ల ఈశ్వరయ్య తెలిపారు. మండలంలోని 13 పంచాయతీల్లోనీ తెలుగుదేశం పార్టీ నాయకులతో విడివిడిగా ఆయన మాట్లాడి ఆపంచాయతీలోగలసమస్యలనుఅడిగితెలుసుకోనున్నారు కావున ఆయా పంచాయతీలోని తెలుగుదేశం పార్టీ నాయకులు సమస్యలను అర్జీ రూపంలో తీసుకొని వచ్చి నేరుగా జగన్మోహన్ రాజు గారికి ఇవ్వొచ్చని వారి తెలిపారు కావున మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనివారు తెలిపారు అనంతరం మండలంలోని మండల స్థాయి అధికారులతో ఆయన సమావేశం కానున్నారని వారు తెలిపారు

## కాకర్లలో పొలంబడి కార్యక్రమం రైతులకు టోపీలు, సంచుల పంపిణీ



**అర్ధవీడు డిసెంబర్ 26 (జనసముద్రం న్యూస్)**
అర్ధవీడు మండలం కాకర్ల గ్రామంలో శుక్రవారం పొలంబడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో భాగంగా కంది పంట సాగు చేసిన రైతులకు టోపీలు మరియు సంచులు పంపిణీ చేశారు.
ఈ **సందర్భంగా** మండల వ్యవసాయ అధికారి జి. శివగంగ ప్రసాద్ మాట్లాడుతూ, ఖరీఫ్--2025 సంవత్సరానికి సంబంధించి కంది పంటలో పొలంబడి కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసినట్లు తెలిపారు.
కంది సాగు చేసే రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు అనుసరించి దిగుబడులు పెంచుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో వి.ఏ.ఏ ఉమర్‌తో పాటు గ్రామానికి చెందిన రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


## చక్రం పేటలో భారీ ఎత్తున హిందూ సమ్మేళనం సభ..!!



**అన్నమయ్య జిల్ల ఇన్చార్జి న్యూస్ డిసెంబర్ 26 జన సముద్రం న్యూస్**
అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం లోని పెనగలూరు మండలంలో చక్రంపేట కేంద్రంగా హిందూ సమ్మేళన కార్యక్రమం డిసెంబర్ 27వ తేదీ 2025 శనివారం నాడు మధ్యాహ్నం 2:30 గంటల నుండి చక్రంపేటలోని సచివాలయం ఎదురుగా ఉన్న ఖాళీ స్థల ప్రాంగణము నందు హిందూ సమ్మేళనం నిర్వహించడం జరుగుతున్నది .
ఈ కార్యక్రమానికి భగవద్గీత ప్రచారకులు పూజ్యులు శ్రీ జ్యోతి జయచంద్ర స్వామి వారు పీలేరు నుండి విచ్చేయుచున్నారు . ఈ కార్యక్రమంలో హిందూ బంధువులు అందరూ కుటుంబ సమేతంగా పాల్గొని విజయవంతం చేయాలని హిందూ సమ్మేళన ఆహ్వాన కమిటీ తెలియజేయుచున్నది .

## ట్రూత్ వివేకనంద భగవద్గీత ప్రవచనాలు



**జనసముద్రంన్యూస్:బిక్కవోలు, కర్రిదుర్గారెడ్డి, డిసెంబర్:26**
తూర్పుగోదావరిజిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురంలోని ఎమ్మెస్సార్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్న ట్రూత్ వివేకామృతం విజయోత్సవ వేడుకలు ఏడవ రోజుకు చేరుకున్నాయి.
ఈ **సందర్భంగా** ఆధ్యాత్మిక గురువు శ్రీ వివేకానంద ప్రభూజీ "శివస్థితి - సాక్షీభూతం" అనే ఆధ్యాత్మిక విద్యను ఉపదేశిస్తూ, అరిషడ్వర్గాలను అధిగమించేందుకు అవసరమైన సులభమైన వేదవిజ్ఞానాన్ని సాధకులకు వివరించారు.
ఈ వేడుకల్లో భాగంగా శనివారం (డిసెంబరు 27) సాయంత్రం 5 గంటల నుండి 8 గంటల వరకు శ్రీ వివేకానంద ప్రభూజీ భగవద్గీత ప్రవచనాలు అందించనున్నారు.
మానవుడినిమాధవుడిగామలచగల మహామంత్రంగా భగవద్గీతలోని అంతరార్థాలను సర్వులకు స్పష్టంగా వివరిస్తారని నిర్వాహకులు తెలిపారు.
అమృతతుల్యమైన ఈ దివ్య జ్ఞాన సదస్సును సద్వినియోగం చేసుకోవాలని, సాధకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సదస్సుకు సర్వులూ ఆహ్వానితులే అని నిర్వాహకులు స్పష్టం చేశారు.

## పల్నాటి వారసత్వాన్ని ప్రపంచానికి చాటాలి..! టీడీపీ యువ నాయకులు గౌతమ్ జూలకంటి..!





**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,డిసెంబర్ 26.**
పల్నాటి వారసత్వాన్ని ప్రపంచానికి చాటేలా చిత్రాలు రావాలని టీడీపీ యువ నాయకులు, ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి తనయుడు గౌతమ్ జూలకంటి ఆకాంక్షించారు .
శుక్రవారం స్థానిక చెన్నకేశవ స్వామి వారి దేవస్థాన ప్రాంగణంలో పద్మిని సినిమాస్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న నూతన చిత్ర షూటింగ్ కార్యక్రమాలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా ఆలయంలో కొలువుదీరిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారికి చిత్ర యూనిట్ తో కలిసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిత్రంలోని ఒక సాంగ్ కు కెమెరా స్విచ్ ఆన్ చేసి, చిత్రీకరణను ప్రారంభించారు. ఈ **సందర్భంగా** చిత్ర నిర్మాత శివప్రసాద్, దర్శకులు పఠాన్ నాగూర్ ఖాన్ లను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫతేసింగ్, జోరావర్ సింగ్ త్యాగం విద్యార్థులకు స్ఫూర్తి: బిజెపి మండల శాఖ అధ్యక్షుడు భాను ప్రకాష్ రాజు

## ఒంటిమిట్ట మండల జడ్పీ హై స్కూల్‌లలో వీర్ బాల్ దివస్.




**ఒంటిమిట్ట,జనసముద్రం న్యూస్, డిసెంబర్ 26:**
దేశ ధర్మ పరిరక్షణ కోసం చిన్న వయస్సులోనే ప్రాణాలు అర్పించిన బాల వీరుడు జోరావర్ సింగ్ త్యాగాన్ని స్మరించుకుంటూ వీర్ బాల్ దివస్ కార్యక్రమాన్ని ఒంటిమిట్ట జిల్లా పరిషత్ హై స్కూల్ నందు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమం విద్యార్థుల్లో దేశభక్తి, ధైర్యసాహసాలు, నైతిక విలువలు పెంపొందించేలా సాగింది.
ఈకార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించగా, బిజెపి మండల శాఖ అధ్యక్షుడు భాను ప్రకాష్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఫతేసింగ్, జోరావర్ సింగ్ జీవితం, త్యాగం భారత యువతకు చిరస్మరణీయ ఆదర్శమని ఆయన పేర్కొన్నారు.
ధర్మంకోసంప్రాణత్యాగం – చరిత్రలో అరుదైన ఘట్టం భాను ప్రకాష్ రాజు మాట్లాడుతూ, మతమార్పిడికి అంగీకరించకుండా ధర్మ పరిరక్షణ కోసం నిలబడి చిన్న వయస్సులోనే ఫతేసింగ్, జోరావర్ సింగ్ లు ప్రాణత్యాగం చేయడం భారత చరిత్రలో అరుదైన ఘట్టమని తెలిపారు. అలాంటి వీరుల త్యాగాలే దేశానికి బలమైన పునాదిగా నిలిచాయని, వారి స్ఫూర్తితోనే భారతదేశం ముందుకు సాగుతోందని అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ నిర్ణయంతో డిసెంబర్ 26న వీర్ బాల్ దివస్‌గా ప్రకటించారని గుర్తు చేశారు. ఈ దినోత్సవం ద్వారా బాలల్లో దేశభక్తి భావనలు, ధైర్యం, ఆత్మగౌరవం, ధర్మపట్ల నిబద్ధత వంటి విలువలు పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని వివరించారు.నేటి విద్యార్థులు జోరావర్ సింగ్ వంటి వీరుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని దేశ సేవకు సిద్ధపడాలని భాను ప్రకాష్ రాజు పిలుపునిచ్చారు. కష్టసమయాల్లో తలవంచకుండా ధైర్యంగా నిలబడే మనస్తత్వం పెంపొందించుకోవాలని, చదువుతో పాటుమంచివిలువలనుఅలవర్చుకోవాలనిసూచించారు.విద్యార్థులు, ఉపాధ్యాయుల విస్తృత పాల్గొనటం ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయబృందం, బిజెపి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం చివరలోదేశభక్తినినాదాలతోవాతావరణంమార్మోగింది.

## విద్యార్థులు సృజనాత్మకతపై ఎక్కువ దృష్టి పెట్టాలి.

### గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు.







**గన్నవరం నియోజకవర్గ జనసముద్రం ప్రతినిధి సురేష్**
బి కే ఆర్ సేవా సంఘం మరియు అమ్మ చిల్డ్రన్ హోమ్ ఆధ్వర్యంలో భారతదేశ మాజీ ప్రధాని భారతరత్న శ్రీ అటల్ బిహారి వాజ్ పాయ్ శతజయంతిఉత్సవాల**సందర్భంగా** పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన దేశభక్తి గీతాలు మరియు చిత్రలేఖనములలోగెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానఉత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ **సందర్భంగా** జరిగిన సభకు బికేఆర్ సేవా సంస్థల చైర్మన్ మతి కానూరు శేషు మాధవి అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా పాల్గొన్న యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్ పాయ్ గొప్ప వ్యక్తని భారత దేశ దశను దిశను నిర్దేశించిన గొప్పరాజనీతిజ్ఞుడని, నైతిక విలువలతో సుపరిపాలన అందించిన ఘనత ఆయనకే చెందుతుందని అన్నారు. విద్యార్థులు విద్య తో పాటుగా సృజనాత్మక పై ఎక్కువ దృష్టి పెట్టాలని ఆయన కోరారు. విద్యతోపాటుగాపలునైపుణ్యాలను పెంపొందించుకొని జీవితంలో అభివృద్ధి బాటలో పయనించాలని కోరారు. బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి పుట్టినరోజు **సందర్భంగా** ఆయన బర్త్ డే కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ **సందర్భంగా** బికెఆర్ సేవా సంస్థలు చైర్మన్ మాట్లాడుతూ గన్నవరం,ఉంగుటూరుమండలాలలోని 15 పాఠశాల విద్యార్థి విద్యార్థులకు పోటీలు నిర్వహించామని వారిలోగెలుపొందిన 450 మంది విజేతలకు ఈరోజు బహుమతి ప్రధానోత్సవం చేస్తున్నట్లు తెలిపారు.
భవిష్యత్తులో విద్యార్థుల కోసం మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు.
చిగురుపాటి కుమారస్వామి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే సేవాభావాలను పెంపొందించుకోవాలని సమాజానికి మేలు చేయడం ఒక అలవాటుగా మార్చుకోవాలని ఆయన అన్నారు. గన్నవరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ శ్రీమతి గూడవల్లి నరసింహారావు మాట్లాడుతూ
పాఠశాల విద్యార్థులలో పోటీలు నిర్వహించడం వల్ల వారిలో సృజనాత్మకత, పోటీ తత్వం, మంచి ఆలోచన వంటి మంచి లక్షణాలు అలవాడతాయని పాఠశాల విద్యార్థులకు మరింత దోహదో మరెన్నో చేస్తాయని ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న బికేఆర్ సేవా సంస్థల చైర్మన్ కానూరు శేషు మాధవిని అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి షేక్ బాజీ రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి మట్ట ప్రసాద్ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులుగుడపాటితులసిమోహన్‌జనసేననాయకులు చిమట రవి వర్మ కార్యకర్తలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొని కుమారస్వామి శుభాకాంక్షలు తెలియజేశారు.

## జంగారెడ్డిగూడెం త్రినేత్ర మల్టీస్పెషాలిటీ హాస్పిటల్స్ సేవలపై హర్షం

### బిపోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.

**జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి, ఏలూరు జిల్లా**
బుట్టాయిగూడెం మండలం ఇప్పలపాడు గ్రామానికి చెందినకొమరంశివనాగు (వయస్సు 5 సంవత్సరాలు) టపాసులు పేలిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ముఖ భాగం కాలిపోవడంతో జంగారెడ్డిగూడెం త్రినేత్ర మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిలో చేర్పించగా, అక్కడి వైద్యులు ఎటువంటి ప్రాణాపాయం లేకుండా సమయోచితంగా చికిత్స అందించారు.
బాలుడిని కాపాడి అతని తల్లిదండ్రుల కళ్లల్లో ఆనందాన్ని నింపినందుకు త్రినేత్ర ఆసుపత్రి వైద్యులను పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు అభినందించారు.
పేదరికంతో బాధపడుతున్న ఆ కుటుంబానికి ఎన్డీఏ ప్రభుత్వం ద్వారా ఎల్‌ఓసీ రూపంలో సుమారు రూ.2 లక్షల వైద్య ఖర్చులు మంజూరు చేసి ఆర్థిక భరోసా కల్పించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.
అదేవిధంగా బుట్టాయిగూడెం మండలానికి చెందిన పూణే గ్రీస్మిత (వయస్సు 7 సంవత్సరాలు) గత నెలలో జరిగిన అగ్ని ప్రమాదంలో తీవ్రంగా
గాయపడగా ఆ పాపను పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు.పాప కు త్రినేత్ర ఆసుపత్రిలో చికిత్స పొందగా, ఆమెకు కూడా ఎల్‌ఓసీ ద్వారా





సుమారు రూ.2 లక్షల సహాయం అందించామని, వైద్యులు మెరుగైన వైద్యం అందించి ఎటువంటి శాశ్వత నష్టం జరగకుండా కాపాడారని ఎమ్మెల్యే అన్నారు.చిన్నారులకుమెరుగైనవైద్యం అందించడంలో వైద్యుల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.
పేద కుటుంబాలకు తమ వంతుగా సేవలందిస్తున్న త్రినేత్ర మల్టీస్పెషాలిటీ హాస్పిటల్స్ అధినేత శ్రీ చవల నాగేంద్రబాబు కి ఎన్డీఏ కూటమి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.
పోలవరంనియోజకవర్గం వ్యాప్తంగా పేద కుటుంబాల వైద్య ఖర్చుల నిమిత్తం ఎల్‌ఓసీల రూపంలో సుమారు రూ.55 లక్షలు అందించటం సంతోషకరమని తెలిపారు. అలాగే సీఎంఆర్ఎఫ్ మరియు ఎల్‌ఓసీల ద్వారా ఇప్పటివరకు సుమారు రూ.6 కోట్ల వరకు వైద్య సహాయం అందించామని చెప్పారు.
సుమారు 15 నుండి 20 రోజుల్లో సీఎంఆర్ఎఫ్, ఎల్‌ఓసీ చెక్కులను మంజూరు చేసిన ఘనత ఎన్డీఏ కూటమి ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.
ఈ రెండు కేసుల్లో చికిత్స అందించిన డాక్టర్ సారధి ప్రకాశం, డాక్టర్ చవల నాగేంద్రబాబు, నర్సింగ్ సిబ్బంది మరియు సహాయక సిబ్బందికి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు శీలం వెంకటేశ్వరరావు జనసేన నాయకులు కోన కుమార్ బాబు, బిజెపి నాయకులు కొండేపాటి రామకృష్ణ పాల్గొన్నారు.

## 28న రామాపురంలో జరిగే మంత్రి బహిరంగ సభను విజయవంతం చేయండి. గాలివీటి సురేందర్ రెడ్డి

**రామాపురం జనసముద్రం న్యూస్ డిసెంబర్ 26**
రామాపురలో డిసెంబర్ 28న ఆదివారం న జరిగే రాష్ట్ర రవాణా యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొనే బహిరంగ సభకు హాజరై సభను విజయం చేయాలని మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గాలివీటి సురేందర్ రెడ్డి పిలుపునిచ్చారు మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్ సమీపంలో ఆదివారం మంత్రి పాల్గొనే బహిరంగ సభకు తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అనుబంధ సంఘాలు తెలుగు యువత తెలుగు విద్యార్థి విభాగం బిసి ఎస్సీ ఎస్టీ విభాగాలు తెలుగు మహిళా విభాగం తెలుగు రైతు విభాగం ట్రేడ్ యూనియన్ ఉద్యోగ సంఘం తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం నాయకులు ప్రజలు మహిళలు విరివిగా పాల్గొని సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు



# రూ.3వేలు కడితే ఐదు లక్షల రుణాలు ఇప్పిస్తామని రాయచోటి మహిళ మదనపల్లి మహిళలకు ఘరానా మోసం: విషం తాగేసిన ఓ బాధితురాలు

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, డిసెంబర్ 26:**
రూ.3వేలు కడితే 5లక్షల సబ్సిడీ రుణాలు ఇప్పిస్తానని రాయచోటికి చెందిన ఫరీదా మదనపల్లె మహిళలకు మోసం చేసిందని, పూచి పడి మహిళల దగ్గర రూ. 3 వేలు లెక్కన రూ. 6 లక్షలు కట్టించిన మదనపల్లెకు చెందిన ఓ బాధితురాలు శుక్రవారం పురుగు మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. ఘటన పై బాధితురాలు తెలిపిన వివరాలు. అన్నమయ్య జిల్లా, రాయచోటి థియేటర్ వీధికి చెందిన ఫరీదా సెంట్రల్ గవర్నమెంట్ ప్రోగ్రాం ఇన్చార్జి నని స్థానిక రామారావు కాలనీకి చెందిన రూప (27) తో రెండేళ్ల క్రితం పరిచయం



చేసు కుంది. స్థానికంగా ఉన్న 207 మంది మహిళలకు ఐదు లక్షల సబ్సిడీ లోన్లు ఇప్పిస్తానని వారి దగ్గర రూ.3వేలు కట్టించుకుని ముఖం చాటేసింది. 3000 కట్టిన మహిళలు రెండేళ్లయిన లోన్లు ఇవ్వకపోవడంతో రూపా ఇంటి వద్దకు వచ్చి నిలదీసి వేధించారు. దీంతో ఆమె మోసం చేసిన ఫరీదా పై స్థానిక రెండవ పట్టణ పోలీసుల కు ఫిర్యాదు చేసింది. పది రోజులు అయినా న్యాయం జరగకపోవడంతో విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబీకులు గమనించి రూప ను జిల్లా ఆస్పత్రికి తరలించగా, డాక్టర్లు చికిత్సలు అందించగా కోలు కుంటూ ఉంది.

# మాచర్ల లో నేడు జరుగనున్న శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజా మహోత్సవం

**జనసముద్రంన్యూస్,మాచర్ల టౌన్, డిసెంబర్ 26**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని స్థానిక శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామి దేవాలయంలో నేడు అనగా శనివారం మహా పడిపూజ, ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఆత్మకూరి పూర్ణచంద్రరావు, జక్క సుబ్బారావు తెలిపారు. శుక్రవారం దేవాలయం ఆవరణలో కమిటీ నిర్వాహకులు విలేకరులతో మాట్లాడుతూ.. కార్తీకమాసం నుండి శనివారం వరకు మొత్తం 67 రోజులుగా స్వాములకు సద్ది కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు.
నేడు ఉదయం 8 గంటలకు స్వామి వారి మూల విరాట్ కునానావిధ పరిమళ ద్రవ్యములు, పంచామృతాలచేఅభిషేక కార్యక్రమాలు, ఉదయం11గంటలకు మహా పడిపూజ అనంతరంమహిళలచే లలితా సహస్రనామ పారాయణం, మధ్యాహ్నం 12 గంటల నుండి స్వామివారికి భజన కార్యక్రమం అనంతరం భక్తులకు సద్ది కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు



తెలిపారు. భక్తులు హరిహరసుతుని దర్శించి, మహా పడిపూజోత్సవము తిలకించి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు. అయ్యప్ప స్వామినిబ్రహ్మశ్రీ బత్తెనపాటి శర్మ,ఆలయ అర్చకులు స్వయంపాకులకృష్ణ కిషోర్ శర్మ నిత్యం అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈసమావేశంలో కమిటీ నిర్వాహకులు నేరెళ్ల సాంబశివరావు, పోలూరి సత్యనారాయణ, కూనిశెట్టి చిన్న వెంకటేశ్వర్లు, గాజుల చిన్న ఆంజనేయులు, పుట్లూరి మల్లారెడ్డి, బొచ్చు శ్రీనివాసరావు, మారం సత్యనారాయణ, విడేలా సీతా లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బడుగు నరసింహులు భౌతికకాయానికి నివాళులర్పించిన టిడిపి నాయకుడు డా.మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 26**
లక్కిరెడ్డిపల్లి మండలం కస్తూరిరాజుగారిపల్లి



గ్రామంలో గల టిడిపి సీనియర్ కార్యకర్త బడుగు రామయ్య సోదరుడు నరసింహులు మృతి చెందడంతో టిడిపి నాయకుల ద్వారా విషయం తెలుసుకొని వారి భౌతికకాయానికి నివాళు లర్పించి,వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతితెలిపిన నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి .
ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె తెలుగుదేశం మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్ మాజీ డిసిసి బ్యాంక్ చైర్మన్ సుబ్బారెడ్డి, మైనార్టీ తెలుగుదేశం నాయకుడు ఆరిఫ్, బిజెపి రాజు, బడుగు వాసు, రమణ, ఆంజనేయులు, గురుమూర్తి, డీలర్ సుబ్బయ్య, బడుగు నరసింహులు బంధు మిత్రులు,మండలగ్రామటిడిపినాయకులుకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# ఏలూరులో స్వర్గీయ వంగవీటి మోహన రంగా గారి 37 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి..
# నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బడేటి చంటి, ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు..

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి**
ఏలూరు, డిసెంబర్ 26:- పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, నిరుపేదల పెన్నిధి స్వర్గీయ వంగవీటి మోహన రంగా 37 వ వర్ధంతి వేడుకలను ఏలూరులో కాపు బలిజ సంక్షేమ సేన జిల్లా అధ్యక్షులు పుప్పాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏలూరులోని సర్ సి.ఆర్.రెడ్డి కాలేజీ వద్ద ఉన్న రంగా విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాక ృష?య్య (చంటి), ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు జనసేన ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు హాజరై రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ **సందర్భంగా** ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ వంగవీటి రంగా పేదల కోసం చేసిన సేవలు ప్రజల హృదయాల్లో ఆయన సంపాదించుకున్న స్థానం చిరస్మరణీయమని అన్నారు.
పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, అన్ని కులాలను సమానంగా సమాంతరంగా చూసే మానవతావాది పేదల హక్కుల కోసం పోరాడుతూ ఆ పోరు బాటలో ప్రాణాలు అర్పించిన మహోన్నత మహా నాయకుడు స్వర్గీయ వంగవీటి మోహన రంగా 37 వ వర్ధంతి **సందర్భంగా** ఈరోజు ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, కూటమి నాయకులు అందరూకలిసినివాళులుఅర్పించడంజరిగిందన్నారు.
ఎన్ని తరాలైనా గాని రంగా ఆశయాలు ప్రజల్లో జీవించే ఉంటాయన్నారు.
ఇప్పుడున్న ఈ కొత్త జనరేషన్ రంగా ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లాలని ఆయన సూచించారు.
రంగా బాటలోనే మా అధినాయకుడు రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులుపవన్కళ్యాణ్నడుస్తున్నారని



అన్నారు.
ఆయన తీసుకున్న ప్రతి శాఖకు నూటికి నూరు శాతం న్యాయం చేస్తున్నారని, అంతా మంచి నాయకుడి అడుగు జాడల్లో తాను నడుస్తున్నందుకు అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.
ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ తుది శ్వాస వరకు పేదల పక్షాన నిలబడి ఆఖరి రక్తపు బొట్టు వరకు పేదల అభ్యున్నతి ధ్యేయంగా జీవించిన మహా నాయకుడు స్వర్గీయ వంగవీటి మోహన రంగా గారని ఆయన పేర్కొన్నారు. రంగా కుల, మతాలు, రాజకీయాలకు అతీతంగా ప్రజల గుండెల్లో నిలిచారన్నారు. మొగల్రాజపురంలో పేద ప్రజల ఇళ్ల పట్టాల విషయమై వెళ్తున్న రంగాను పోలీసులు అరెస్టు చేయడంతో నిరాహార దీక్ష చేశారని ఆ నిరాహార దీక్షలోనే ఆగంతకుల చేతిలో రంగ హత్య చేయబడ్డారని అన్నారు. వంగవీటి రంగాస్ఫూర్తితో అనేకమంది రాజకీయాల్లో ఉన్నారని వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం 200 మందివ ృద్ధులకు చీరలు, బిస్కెట్లు ,ఫ్రూట్స్ పంపిణీ చేశారు..
ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాము సూర్యారావు, జిల్లా రైతు అధ్యక్షులు నాగం శివ, కాపు బలిజ సంక్షేమ సేన ఏలూరు అసెంబ్లీ అధ్యక్షులు కంది రంగబాబు, కాపు బలిజ సంక్షేమ సేన నాయకులు యడ్లపల్లి ప్రసాద్, జల్లా హరికృష్ణ,దాసుమహేష్,బోండా రాము నాయుడు, కొప్పి శెట్టి వేణుగోపాల్, గాదె రాంబాబు, పాలేటి బాబి, ఫణి రాజ్, తాడికొండ శ్రీనివాస్, గూడూరి హేమ దుర్గా ప్రసాద్,పోలూరు హరినాథ్, సుధా బత్తుల హరీష్, చింతలపూడి సతీష్, మధ్యాహ్నపు శివ శంకర్, జనసేన ఏలూరు నగర అధ్యక్షులు వీరంకి పండు, జిల్లా కార్యదర్శి కస్తూరి సాయి తేజస్విని, స్థానిక 20 డివిజన్ జనసేన నాయకులు, భారీ కాపు బలిజ సంక్షేమ సేన సంఘ నాయకులు, రంగా అభిమానులు, కూటమిపార్టీలనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీటి తొట్టి లో పడి నాలుగేళ్ల బాలుడు మృతి



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, డిసెంబర్ 26:**
మదనపల్లి మండలంలో విషాదకర ఘటన జరిగింది. తాలూక పోలీసులు తెలిపిన వివరాల మేరకు. చిత్తూరు జిల్లా సోమలకు చెందిన జ్యోతిప్రకాష్ గత రెండేళ్లుగా మదనపల్లె మండలం, వలసపల్లి వద్ద ఓ మామిడి తోటకు కాపలాగా ఉంటున్నారు.
శుక్రవారం సాయంత్రం ఇంటి ముందు ఆడుకుంటున్న విక్రాంత్ 4, సమీపంలో ఉన్న నీటి సంపులో పడి మ ృతి చెందాడు. బంగారం లాంటి మగ బిడ్డ నీటి తొట్టిలో పడి చని పోవడంతో, ఆ కుటుంబీకులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

# లక్కిరెడ్డిపల్లె సీఐ ని ఎస్ ఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన మద్దిరేవుల టీడిపి నాయకులు





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 26**
లక్కిరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణంరాజు నాయక్ ను, అలాగే 24వ తేదీ న బదిలీ పైన వచ్చిన సబ్ ఇన్స్పెక్టర్ డిశోభనుమద్దిరేవులతెలుగుదేశంనాయకులు మర్యాదపూ ర్వకంగా కలిసి ఇద్దరికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో కావలి ఆంజనేయులు, వివేకానంద రెడ్డి, కట్టమీద ఆంజనేయులు విజయ్ కుమార్ రాజు, సుంకర వెంకటరమణ, తుమ్మల శ్రీధర్ జానకిడు బాలు తదితరులు పాల్గొన్నారు

# మత్స్యకారుల సంక్షేమం కు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది : మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి

**జనసముద్రంన్యూస్, తూర్పు నాయుడుపాలెం, డిసెంబర్ 26:**
ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద సబ్సిడీకి వలలను మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ప్రకాశం జిల్లా తూర్పు నాయుడుపాలెంలో శుక్రవారం పంపిణీ చేశారు. ఈ **సందర్భంగా** ఆయన మాట్లాడుతూ కడలి పుత్రులకు ఎప్పుడు అండగా నిలిచింది టీడీపీ ప్రభుత్వమేనని, మత్స్యకారులకు సబ్సిడీకి వలలు, బోట్లు, అవుట్ బోటు మోటార్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. 40% సబ్సిడీతో త్వరలో వారికి ఆటోలు కూడా



అందిస్తామన్నారు. మత్స్యకారులకు వేట నిషేధ భృతి 4500 రూ.ల నుంచి 20వేలకు పెంచిన ఘనత సీఎం చంద్రబాబుదే అన్నారు. రాష్ట్రంలో మత్స్య సంపద పెంపునకు, మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి పేర్కొన్నారు.

# రహదారికి శాశ్వత పరిష్కారం చూపిన ఎమ్మెల్యే మద్దిపాటి.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 26 ద్వారక తిరుమల.**
అభివృద్ధి ముఖ్య ధ్యేయంగా ముందుకు దూసుకుపోతున్న ఎమ్మెల్యే . ద్వారకాతిరుమల మండలం బుట్టాయిగూడెం జాతీయ రహదారి వద్ద నుంచి బుట్టాయిగూడెం బీసీ కాలనీ మీదగా తక్కెళ్ళపాడు వేళ్ళు రోడ్డు 2 కిలోమీటర్లు తారు రోడ్డు వేయడానికి శుక్రవారం పనులు ప్రారంభించారు.
ఇటీవల ఈ రహదారికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఎన్నో ఏళ్లగా సరైన రోడ్డు లేక గ్రామ ప్రజలు ఇబ్బందులను గమనించి ప్రభుత్వాలు మారుతున్న మాకు ఈ రోడ్డు మోక్షం లేదని గ్రామ ప్రజలు వాపోతున్న తరుణంలో గోపాలపురం ఎమ్మెల్యే, లంక సత్తిపండు చొరవతో రూ.1.60 లక్షలు నిధులతో రోడ్డు పనులు ప్రారంభించారు. బుట్టాయిగూడెం గ్రామ ప్రజల చిరకాల కల నెరవేర్చిన ఎమ్మెల్యేకి మరియు మండల టిడిపి అధ్యక్షులు లంకా సత్తిపండు కి గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# తొస్సిపూడి గ్రామంలో రోడ్ ప్రమాదం



**జనసముద్రంన్యూస్:బిక్కవోలు, కర్రిదుర్గారెడ్డి,డిసెంబర్:26**
తూర్పుగోదావరిజిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం తొస్సిపూడిగ్రామంలో రోడ్డు ప్రమాదం కేసు నమోదు బిక్కవోలు పోలీస్ స్టేషన్ పరిధిలో నాన్-ఫేటల్ రోడ్డు ప్రమాదానికి సంబంధించిన కేసు నమోదు అయింది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం, డిసెంబరు 25న మధ్యాహ్నం సుమారు 12.30 గంటలకు బిక్కవోలు మండలం తోస్సిపూడి గ్రామ పరిధిలోని సాయితేజ రైస్ మిల్ వద్ద ఈ ప్రమాదం చోటుచేసుకుంది.
చోడవరం గ్రామం, ఎస్సీ పేటకు చెందిన నెదురి సత్యకుమారి పి. సత్యవేణి (27) తన హెూండా ఆక్టివా స్కూటీ (ఏ.పి39-క్యు.టి.7362)పై అనపర్తికి వెళ్తుండగా, ఎదురుదిశ నుంచి వచ్చిన హీరో హెచ్ఫ్ డీలక్స్ బైక్ (ఏ.పి 05-ఇ. వి 5096)ను నడిపిన వ్యక్తి అతివేగం, నిర్లక్ష్యంగా హారన్ ఇవ్వకుండా వచ్చి ఆమె స్కూటీని ఢీకొట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.
ఈ ప్రమాదంలో ఆమె రోడ్డుపై పడిపోవడంతో ముక్కు, పెదాలు, గడ్డం వద్ద రక్తస్రావ గాయాలు కాగా, చేతులు కాళ్లకు గాయాలు అయ్యాయి. గాయపడిన మహిళను 108 అంబులెన్స్ ద్వారా అనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించగా, అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి రిఫర్ చేశారు.
ఈ ఘటనపై బాధితురాలి ఫిర్యాదు మేరకు బిక్కవోలు పోలీసులు క్రైం నెం.192/2025గా, సెక్షన్ 125(ఏ) బి.ఎన్.ఎస్. కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మండల జనసేన పార్టీ అధ్యక్షులు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న కూటమినేతలు.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 26 ద్వారకాతిరుమల.**
ద్వారకాతిరుమల మండల జనసేన పార్టీ అధ్యక్షులు దాకారపు నరసింహమూర్తి శుక్రవారం పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న గోపాలపురం నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ అనంతరం నాయకులు అందరూ కలిసి ఆయనకు శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, ద్వారకాతిరుమల గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు కోట అంజిబాబు, గ్రామ బిజెపి అధ్యక్షులు మెట్టపల్లి మాణిక్యాలరావు,క్లస్టర్ ఇంచార్జ్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# ములకలచెరువు సర్కిల్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ చేసిన మదనపల్లి డిఎస్పి మహేంద్ర..

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, డిసెంబర్ 26:**
ములకలచెరువు సర్కిల్ కార్యాలయాన్ని మదనపల్లి డిఎస్పి మహేంద్ర శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ **సందర్భంగా** డిఎస్పి స్టేషన్ రికార్డులను, కేసుల పరిష్కార విధానంపై ఆరా తీశారు. పెండింగ్ కేసులు త్వరతగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.
ఈ **సందర్భంగా** డిఎస్పి మహేంద్ర సర్కిల్ పరిధిలోని ఎస్సైలతో సమావేశం నిర్వహించారు. నూతన సంవత్సర వేడుకలు ప్రజలందరూ ప్రశాంతంగా జరుపుకోవాలని తెలిపారు.



# మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలసి వారి సమస్యలు వివరించిన రెడీమేడ్ షాప్ యజమానులు.



**రాయచోటి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 26**
రాయచోటి పట్టణంలోనే మంత్రి క్యాంప్ కార్యాలయం నందు రెడీమేడ్ షాప్ యజమానులు నియోజకవర్గ టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి,వారు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించడం జరిగింది.. ఈ **సందర్భంగా** మాట్లాడుతూ వారి సమస్యలకు తొందరలోనే మంత్రి తో మాట్లాడి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

# వంగవీటిమోహనరాంగ విగ్రహానికి పూలమాల వేసిన ఎమ్మెల్యే చిర్రి





**జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి**
వంగవీటి మోహన రంగా వర్ధంతి **సందర్భంగా** నివాళులు వంగవీటి రంగా గారి వర్ధంతి జీలుగుమిల్లిలోని వంగవీటి రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు
**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,**
వంగవీటి రంగా సామాజిక న్యాయం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడని, ఆయన ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆయన త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, సొసైటీ అధ్యక్షులు సత్యనారాయణ రాజు, కూటమి నాయకులు బండారు అనిల్ కుమార్, చిర్రి శ్రీనివాస్, పద్దం వెంకటకృష్ణ, చామన శేఖర్, కాపు సంఘ నాయకులు కోల రాము, కొర్ల సత్యనారాయణ, శాఖముడు సాయి తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్ర పురవీధుల్లో ఊరేగిన శ్రీవారు.




**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 26 ద్వారకాతిరుమల.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి క్షేత్రంలో ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకొని పదవరోజు ఉభయ దేవేరులు, గోదాదేవితో శ్రీవారు శుక్రవారం క్షేత్ర పురవీధుల్లో ఊరేగారు. తిరువీధి సేవ భక్తులకు నేత్రపర్వమైంది. తొలుత ఆలయ ఆవరణలో తొళక్క వాహనంపై స్వామి, అమ్మవార్లుతో పాటు గోదాదేవి ఉత్సవమూర్తులను ఉంచి అర్చకులు ప్రత్యేక పుష్పాలంకరణ చేసి హారతులిచ్చారు. అనంతరం శ్రీవారి వాహనం ఆలయ ప్రధాన రాజగోపురం మీదగా క్షేత్ర పురవీధుల్లో గజలక్ష్మి, అశ్వాముతో మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి గ్రామోత్సవం కనుల పండువగా జరిగింది. భక్తులు అత్యంత భక్తి శ్రద్దలతో స్వామివారి ని దర్శించారు. తిరువీధి సేవ అనంతరం ఆలయ ప్రధాన కూడలిలోని ధనుర్మాస మండపంలో స్వామి , అమ్మవార్లకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులిచ్చారు.
భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# ప్రజల హృదయాల్లో వంగవీటి రంగాకు చెక్కుచెదరని స్థానం : గంధం మల్లయ్య

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, డిసెంబర్ 26**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం జనసేన పార్టీ అధ్యక్షులు గంధం మల్లయ్య శుక్రవారం వంగవీటి మోహన రంగా 37వ వర్ధంతి సందరరేగా నివాళులర్పించారు.
**ఈ సందర్భంగా ఆయన మాట్లాతూ..**
ప్రజల హ ృదయాల్లో వంగవీటి మోహన రంగా కు చెక్కు చెదరనిస్థానం ఉందని, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అని, బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడినవ్యక్తివంగవీటిమోహన్‌రంగా అని కొనియాడారు.






# ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన



**సత్య సాయి జిల్లా కదిరి తాలూకా తలుపుల మండలం**
**జనసముద్రం న్యూస్ డిసెంబర్ 26**
మండల పరిధిలోని నగరంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా ఎస్సై చెన్నయ్య ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.
ఈ **సందర్భంగా** వాహనాలు నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, వేగ నియంత్రణ పాటించడం, సిగ్నల్స్‌కు కట్టుబడి ఉండడం వంటి అంశాలపై సూచనలు చేశారు. ట్రాఫిక్ నియమాలు పాటిస్తే ప్రమాదాలు తగ్గడమే కాకుండా తమ కుటుంబాలకు భద్రత కలుగుతుందని ఆయన తెలిపారు. ఆటోడ్రైవర్లుఈఅవగాహన కార్యక్రమానికి సానుకూలంగా స్పందించారు

# జిపి ఎన్నికలలో పంచినవి వసూలు చేసే పనిలో ఓటమి అభ్యర్థులు ఇచ్చేందుకు ససేమిరా అంటున్న ఓటర్లు







**జనసముద్రంన్యూస్ , 26 డిసెంబర్**
**జమ్మికుంట (టౌన్) ప్రతినిధి:**
తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో ఓటమి పాలైన అభ్యర్థులు రాత్రి వేళలో పంచిన డబ్బులు, బీర్ సీసాలు, చీరలు వసూలు చేసే పనిలో ఉన్నారు.
హుజురాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాలలోని ఆయా గ్రామాలలో వార్డ్ మెంబర్ గా, సర్పంచి అభ్యర్థిగా బరిలో నిలిచి ఓటమి పాలవడంతో ఓటర్లను తిడుతూ ఇచ్చినవి వసూలు చేసే పనిలో నిమగ్నమయ్యారు.
మరికొన్ని గ్రామాలలో ఎన్నికల సిబ్బంది ఏకపక్షంగా వ్యవహరించారని కరీంనగర్ జిల్లా కలెక్టర్ కు మరియుఎన్నికలసంఘందాకా ఫిర్యాదులు వెళ్లాయి. జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో ఏ మేరకు విచారణ జరుగుతుందో గ్రామస్తులు వేచి చూస్తున్నారు.
మరికొన్ని గ్రామాలలో వార్డు మెంబర్లుగా బరిలో నిలిచి ఓటమి పాలై ఖంగుతిన్న అభ్యర్థులు రాత్రివేళలోవారి వారి ఇళ్లళ్లకు వెళ్లి పసుపు బియ్యం, దేవుడి ఫోటోలతో వెళ్లి ప్రమాణాలు చేయిస్తూ పంచిన డబ్బులు వసూలు చేసి తీసుకుంటున్నట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి.

# ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జిల్లా ఇంచార్జీ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా ఉన్నతాధికారులతో రివ్యూ కమిటీ సమావేశం..

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి**
విజయవాడ, డిసెంబర్ 26:- శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా విజయవాడ కలెక్టర్ కార్యాలయం లో ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జీ మంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో రివ్యూ కమిటీ సమావేశం జరిగింది. విజయవాడ ఫార్మర్స్ ట్రైనింగ్ సెంటర్‌లో నిర్వహించిన జిల్లా రివ్యూ కమిటీ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ యార్లగడ్డ వెంకట్రావు , జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ ,రాజగోపాల్ తాతయ్య , ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ రెడ్డి అప్పల నాయుడు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీషా ఐఎస్ హాజరయ్యారు. ఈ**సందర్భంగా** జిల్లాలో అమలవుతున్న




వివిధ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల పురోగతిపై సమగ్రంగా సమీక్షించారు.
పథకాల అమలులో ఎలాంటి లోపాలు లేకుండా ప్రజలకు పూర్తి స్థాయిలో లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు, మహిళలు, పేదవర్గాలకుసంబంధించినకార్యక్రమాల



కు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.
శాఖలమధ్య సమన్వయం పెంచుకుని వేగవంతమైన సేవలుఅందించాలనిఅధికారులకు తగు సూచనలు, మార్గదర్శకాలు అందించారు.
కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ మరియువివిధశాఖలఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వంగవీటి మోహనరంగా వర్ధంతి వేడుకలు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**డిసెంబర్ 26 ద్వారకా తిరుమల.**
పేద ప్రజల ఆశాజ్యోతి,స్వర్గీయ వంగవీటి మోహన్ రంగ 37వ వర్ధంతి సందర్భంగా ద్వారకాతిరుమల గరుడ బొమ్మ సెంటర్ లో శుక్రవారం రంగా విగ్రహానికి ద్వారకాతిరుమల కాపు సంఘం నాయకులు మరియు కూటమి నాయకులు, అభిమానులు పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వర్గీయ వంగవీటి మోహన్ రంగ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గొప్ప నాయకుడని ఆయన ఆశయా సాధన కోసం అందరం కలిసికట్టుగా పనిచేయాలని కూటమి నాయకులు అన్నారు. అనంతరం వసంత నగర్ కాలనీలో రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వంగవీటి



మోహన్రంగాఅభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఆహ్వానం హిందూ సమ్మేళనం ఒంటిమిట్ట ఉప మండలం

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, డిసెంబర్ 26:**
దేశవ్యాప్తంగా రాష్ట్రీయ స్వయం సేవ సంఘం వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా లక్ష ప్రదేశాలలో హిందూ సమ్మేళ నాలు జరుగుతున్నాయి ఈ సందర్భంగా దాదాపుగా నాలుగువేల నుండి 5000 వరకు వస్తారని అంచనా తో ఈ సభను ప్రతి ఒక్క హిందువు బంధువులు అందరూ హాజరు కాగలరని విరివిగా పాల్గొని కార్యక్రమం ను జయప్రదం చేయగలరని విజ్ఞప్తివేదిక. శ్రీ కోదండ రామ స్వామి కళ్యాణ వేదిక ఒంటిమిట్ట కడప జిల్లా
తేదీ 28 12. 2025 మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభం
సనాతన హిందూ ధర్మాన్ని అనుసరిస్తున్న హిందువులందరికీ హృదయపూర్వక ఆహ్వానం
ముఖ్య అతిథులు
శ్రీ శ్రీ శ్రీ వీరజానంద స్వాములవారు
అచలానంద ఆశ్రమం బ్రహ్మంగారిమతం
ముఖ్య వక్త శ్రీ జైపాల్ రెడ్డి గారు (ఆర్ఎస్ఎస్ జిల్లా బౌద్ధిక్ ప్రముఖ)
ముఖ్యఅతిథి శ్రీమతి కోటగుడ్డం నిర్మలానంద లక్ష్మి.
రాష్ట్రీయ సామాజిక సమరసత సంఘటన్ మహిళా ప్రెసిడెంట్ హాజరు కానున్నారు

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి37వర్ధంతి

**ఏలూరు జిల్లా పోలవరం మండలం**
**జనసముద్రం న్యూస్, డిసెంబర్26( ప్రతినిధి)**
బడుగు బలహీన ఆశాజ్యోతి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన మహా నాయకుడు వంగవీటి మోహన్రంగా అని రాధా రంగా మిత్రమండలి జిల్లా నాయకుడు కామిశెట్టి నాగరాజు అన్నారు.. వంగవీటి మోహన రంగా వర్ధంతి సందర్భంగా పోలవరం మండలం నూతన గూడెం ఏటుగట్టు సెంటర్లో రాధా రంగా మిత్రమండలి ఆధ్వర్యంలో శుక్రవారం ఆయన వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్గీయ వంగవీటి మోహన రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. రాధా రంగా మిత్రమండలి జిల్లా నాయకుడు కామిశెట్టి నాగరాజు మాట్లాడుతూ స్వర్గీయ వంగవీటి మోహన రంగా ఒక పార్టీకి ,ఒక



వర్గానికి, ఒక ప్రాంతానికి చెందిన నాయకుడు కాదని అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసిన మహా నాయకుడు అని అన్నారు. ఆయన ఆశయ సాధనకు



ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గం ఉపాధ్యక్షుడు, కొనతాల సురేష్ బాబు,పోలవరం మండలం రాధా రంగ సభ్యులు పసుపులేటి రాయుడు, ఆకుల రాజా, జల్లేపల్లి పండు, సిద్దన రాంబాబు, సిద్ధ నాగేశ్వరరావు,
, కర బండి సూరి చక్రం, ఆకుల శివ, సాయి, రాధారంగాఅభిమానులుఅధికసంఖ్యలోపాల్గొన్నారు.

# జనసేన నాయకులు ఆధ్వర్యంలో వంగవీటి . మోహన రంగా ఘన నివాళులు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 26**
జన హృదయ నేత.. పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి,బెజవాడ బెబ్బులి కీ..శే.స్వర్గీయ వంగవీటి మోహన రంగా 37వ వర్ధంతి సందర్భంగా ఆ మహానీయుడిని స్మరించుకుంటూ పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని జనసేన నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



